Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 183 విశాఖపట్నం, 02 మే 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైద్య, ఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు

**తాడేపల్లి:** వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న రిక్రూట్‌మెంట్ బోర్డు వెంటనే వాటికి సంబంధించిన ఖాళీలను భర్తీచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా కూడా సిబ్బంది లేరనే మాట రాకూడదని తెలిపారు.

సీఎం జగన్ మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కూడా సరిపడా ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల దాదాపుగా సమస్యలు సమసిపోతాయని తెలిపారు.



ప్రతి సమీక్షా సమావేశంలో కూడా సిబ్బంది ఎంతమంది ఉన్నారు? ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న దానిపై వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**కోవిడ్ తాజా పరిస్థితులపై సీఎంకు వివరాలను అందించిన అధికారులు.**

రాష్ట్రంలో కోవిడ్ పూర్తిగా అదుపులో ఉందన్న అధికారులు. గత వారంరోజుల్లో దేశ వ్యాప్తంగా నమోదైన కేసుల్లో ఏపీ 23 స్థానంలో ఉందన్న అధికారులు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య కేవలం 24 మంది మాత్రమేనని తెలిపిన అధికారులు. వీరంతా కోలుకుంటున్నారని వెల్లడి. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహించామని, చాలా స్వల్ప సంఖ్యలో లక్షణాలు ఉన్నవారిని గుర్తించామన్న అధికారులు. లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నామని వెల్లడి.

ప్రతి వైయస్సార్ క్లినిక్‌లో కూడా 20 ర్యాపిడ్ టెస్ట్ కిట్లను ఉంచామన్న అధికారులు.

(మిగతా 2లో)

## మీ ఆశల, ఆకాంక్షల సౌధాలకు పునాదులు తల్లిదండ్రులే




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల ఆశల, ఆకాంక్షల సౌధాలకు పునాదులు తల్లిదండ్రులేనని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మీ అభ్యున్నతికోసం తల్లిదండ్రులు చేసిన త్యాగాలను,వారి కష్టాన్ని మరువరాదన్నారు. సోమవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎచీవర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. 1597ఉద్యోగాలు సాధించిన 1001 విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, వారికి విద్యార్థులతో సన్మానం చేసి, తల్లిదండ్రుల పాదాలకు విద్యార్థులు నమస్కరించి, ఆశీస్సులు తీసుకునే విధంగా వినూత్నంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి మనం అందించే నిజమైన ఆస్థి విద్య అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఇదే వేదికపై నుంచి చెప్పిన మాటలు మరువలేదన్నారు. వర్సిటీలో చదివిన ప్రతీ విద్యార్థి ఉద్యోగం పొందడం, ఉద్యోగం ఇచ్చే స్థాయికి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వర్సిటీ పనిచేస్తోందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌళిక వసతులను తీర్చిదిద్దామన్నారు.

విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా మారే ప్రయాణంలో ఎన్నో సవాళ్లు వస్తాయని, వాటిని స్వీకరించడం,సాధించి చూపడం అలవాటు చేసుకోవాలన్నారు. మీ భవిష్యత్ జీవితాన్ని మీ ప్రవర్తన, లక్షణాలు ఎంతగానో ప్రభావితం చేస్తాయని, వీటిని నిరంతరం మెరుగుపరచుకోవాలని సూచించారు. అభివృద్ధి కేంద్రంగా ఏయూ విద్యార్థులు నిలుస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. నేను చేయగలను అనే భావన, మీపై మీరు నమ్మకం కలిగి ఉండటం మిమ్మల్ని ఉన్నతంగా నడిపిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. విశ్వవిద్యాలయంలో మైదానాలను అభివృద్ధి చేసిన విధానం, వర్సిటీ స్వయం సంవృద్ధి సాధించే దిశగా ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను వివరించారు. ఈ బ్యాచ్ విద్యార్థులు కోవిడ్ పరిస్థితులను, ఆన్‌లైన్ బోధనను, ఆఫ్‌లైన్ పరీక్షలు వంటి ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నేడు విజయవంతంగా వెళు తున్నారని, వీరికి

(మిగతా 2లో)

## ఘనంగా గోల్డెన్ ఇండస్ట్రీస్ 27వ వార్షికోత్సవం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గోల్డెన్ ఇండస్ట్రీస్ 27 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథిగా యునైటెడ్ ఇండియా కార్పొరేషన్ అధినేత రామ్‌సుధాకర్, విజయ్ కుమార్ గారు ఇంజనీరింగ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ శ్రీనివాస్ మరియు బాబ్జి హాజరయ్యారు.

## చదువుకున్న యువతకు జిల్లాలోనే ఉపాధి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యావంతులైన యువతకు సొంత జిల్లాలోనే ఉద్యోగాలు ఉపాధి లభించబోతున్నదని పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 'ఉద్యోగ విజయోత్సవం'(జాబ్ అచివర్స్ డే) కార్యక్రమంలో ఆయన వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. రాష్ట్రంలో 192 స్కిల్ హబ్స్ పారిశ్రామిక హబ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటికే పరవాడ, అచ్యుతాపురం లలో పారిశ్రామిక వాడలు ఉండగా త్వరలో

(మిగతా 2లో)

## ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 3వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం గావించాలని జిల్లా కలెక్టరు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జి.వి.ఎం.సి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ లతో కలిసి జిల్లా అధికారులతో ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ హిల్ నెం 4 పై శంఖుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు గావించాలని వి.ఎం .ఆర్ .డి.ఎ., అధికారులను ఆదేశించారు. శంఖుస్థాపన ఫలకాన్ని సిద్ధం గావించాలని, ఎల్ ఇ డి స్క్రీన్, ఇంటర్నెట్ ఏర్పాట్లును గావించాలని ఎన్ ఐ సి



అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు సిటింగ్, ప్రజెంటేషన్ ఏర్పాట్లును గావించాలన్నారు. విధ్యుత్తు అంతరాయము లేకుండా అవసరమైన జనరేటర్లు, ఏర్పాటు గావించాలన్నారు. వాహనాలకు పార్కింగ్ ఏరియాను సిద్ధం చేయాలన్నారు.

హెలిప్యాడ్ వద్ద నిబంధనల ప్రకారము అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. అంబులెన్స్ ను, అసరమైన వైద్యులు,

(మిగతా 2లో)

## 15వ ఆర్థిక సంఘ నిధుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులను, పూర్తి కావల్సిన పనులను జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.

ఈ రోడ్ల పనుల పరిశీలనలో ముందుగా కమీషనర్ సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు, జివిఎంసి మెయిన్ ఆఫీస్ నుండి పాత జైల్ రోడ్డు జంక్షన్, జగదాంబ జంక్షన్ నుండి వయా వైజాగ్ సెంట్రల్ జంక్షన్, పూర్ణ మార్కెట్, కురుపాం మార్కెట్, పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లను, ఫుట్ పాత్ లను పరిశీలించారు. అనంతరం

(మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన
ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

(మొదటి పేజీ తరువాయిలు)

## వైద్య, ఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు

14 ఆర్టీపీసీఆర్ ల్యాబులు పనిచేస్తున్నాయని వెల్లడి. ఎయిర్‌పోర్టులలో విదేశాల నుంచి వచ్చేవారికి టెస్టులు చేస్తున్నామని తెలిపిన అధికారులు. ఆక్సిజన్ యూనిట్లు, పైపులైన్లు, మాస్కులు, మందులు, పీపీఈ కిట్లు ఇవన్నీ కూడా సరిపడా ఉన్నాయని వెల్లడి. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలి: సీఎం. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత ఏప్రిల్ 6 నుంచి 28 వరకూ 20,25,903 మందికి సేవలు. 10,032 గ్రామాల్లో వైద్య సేవలు అందించిన ఫ్యామిలీ డాక్టర్. ఫ్యామిలీ డాక్టర్ వచ్చేముందు ఎప్పుడు వస్తున్నారన్న దానిపై ముందుగానే తేదీలు ఇవ్వాలి.

ఆ తేదీలను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా గ్రామాల్లో ప్రజలకు తెలిపేలా చేయాలి. దీనివల్ల వారు ఫ్యామిలీ డాక్టర్ వద్దకు వచ్చి వైద్యం పొందుతారు. అలాగే క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయాలి. ఎవరికి సమస్య ఉన్నా వారికి వెంటనే పరీక్షలు చేయించాలి. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వాలి. సీహెచ్‌సీలలో వారికిచ్చిన వైద్య పరికరాలను వినియోగిస్తున్నారా ? లేదా ? అన్నది సమీక్ష చేయాలి. అందుబాటులోని బోధనాసుపత్రుల్లో వారికి శిక్షణ ఇప్పించాలి.

**కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలలో నాడు - నేడు పనులపై సీఎం సమీక్ష.**

కొత్త మెడికల్ కాలేజీల కారణంగా 2100 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయన్న అధికారులు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 2185 మెడికల్ సీట్లకు ఇవి అదనం అని తెలిపిన అధికారులు. ఈ విద్యాసంవత్సంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభిస్తున్నామన్న అధికారులు. తద్వారా 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపిన అధికారులు. 2024-25 విద్యా సంవత్సరంలో మరో 350 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయన్న అధికారులు.

## మీ ఆశల, ఆకాంక్షల సౌధాలకు పునాదులు తల్లిదండ్రులే

సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. వర్సిటీ అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి ఏయూ అధికారులు తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని స్వాగతించి, ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వర్సిటీపై ఇదేవిధమై ప్రేమను, అభిమానాన్ని అందించాలని సూచించారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నా సకాలంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలు అందించిన ఏకైక విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తుందన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ విలువల వ్యవస్థకు వారసులుగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ వినయ సంపన్నులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి మాట్లాడుతూ వర్సిటీ చరిత్రలో తొలిసారిగా ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ తొలి ఉద్యోగం జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ జి.వి.ఆర్ మూర్తి, విభాగాధిపతులు, ఆచార్యులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చదువుకున్న యువతకు జిల్లాలోనే ఉపాధి

అనకాపల్లి దగ్గర కోడూరు, నక్కపల్లిలలో పారిశ్రామిక కారిడార్లు రూపొందుతాయన్నారు. ఆరు నెలల్లో కోడూరు దగ్గర ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అవుతుందని, తరువాత ఆటోనగర్ నిర్మాణం కూడా జరుగుతుందని వెల్లడించారు. అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రతిభావంతులైన విద్యార్థులను అందిస్తున్నదని, కళాశాలకు ఎన్.బి.ఏ. గుర్తింపు కూడా వచ్చిందని ప్రశంసించారు. అచ్యుతాపురంలో గ్రీన్ హైడ్రోజన్ పార్క్, నక్కపల్లి చుట్టుపక్కల పెట్రో కెమికల్ పరిశ్రమలు రూపుదిద్దుకుంటాయన్నారు. మూడవ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసే అదాని కంపెనీలో రూ. 25 వేల ఐటీ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రూ. 17 వేల కోట్లతో ఐటీ ఇండస్ట్రియల్ పార్కును నెలకొల్పుతారన్నారు.

అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నారని, అందరికీ ఆర్థికంగా సహాయం అందిస్తున్నారని చెప్పారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. రానున్న కాలంలో అనకాపల్లి సబ్బవరం మండలాల మధ్య పారిశ్రామికీకరణ చెందుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మంత్రివర్యులు సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ వి ఎస్ ఎస్ శ్రీనివాసరావు, రేబాక సర్పంచ్ సన్యాసమ్మ, లెక్చరర్లు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిబ్బందిని ఏర్పాటు గావించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్ డి ఓ హుసేన్ సాహెబ్, వి.ఎం.ఆర్.డి.ఎ., జిల్లా వైద్యాధికారి, రవాణా శాఖ అధికారులు, ఎ .పి.ఇ.పి.డి.సి.ఎల్ ఇంజనీర్లు, ఎస్.ఇ. ఆర్ అండ్ బి తదితరులు హాజరయ్యారు.

## 15వ ఆర్థిక సంఘ నిధుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన కమిషనర్

ద్వారకా నగర్ జంక్షన్ నుండి గురుద్వార్ జంక్షన్, శంకర్ మఠం రోడ్డు, మాధవధార మెయిన్ రోడ్, ఎన్ఎస్టిఎల్ గేట్ నుండి పిఎఫ్ ఆఫీస్ వరకు రోడ్లను పరిశీలించారు. పూర్తి కావాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. వెంకటేశ్వరరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో గురుద్వార్ జంక్షన్ సమీపంలో రోడ్డుపై టిఫిన్ బండితో వ్యాపారం చేస్తున్న వ్యాపారిని మందలించి, ఇకపై రోడ్డుపై వ్యాపారాలు చేయకూడదని, మీ షాపులలో మాత్రమే వ్యాపారం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

ఈ పరిశీలనలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. వెంకటేశ్వరరావు, డిఈఈ జి. శ్రీనివాస రాజు, ఏఈ లు ఈశ్వర్ గుప్తా, శివ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ.. వరి పొలాలను సందర్శించండి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం ఉపరితల ద్రోణి ప్రభావంతో కాకినాడ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, విపత్తు నియంత్రణ చర్యలు చేపట్టాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆదేశించారు. సోమవారం ఇన్ ఛార్జ్ కలెక్టర్ సామర్లకోట మండలంలో పర్యటించారు. వరి పొలాలను సందర్శించి.. ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు తెలిపారు. ఈ నెల 4వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నందున అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని, అదే విధంగా అవసరం మేరకు సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇది రబీ సీజన్ పంట చేతికొచ్చే సమయం కాబట్టి ఆర్‌డీవోలు, జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్, ధాన్యం సేకరణ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు వర్ష ప్రభావిత వరి పొలాలను సందర్శించాలని స్పష్టం చేశారు. తిరిగి పొడి వాతావరణం నెలకొనే వరకు వరి కోతలను వాయిదా వేసుకునేలా రైతులకు సూచించాలన్నారు. కళ్లాల్లో ధాన్యం ఉంటే వాటిని టార్పాలిన్లు వంటివాటితో కప్పి సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. ఒకవేళ రైతులు కోరితే ధాన్యాన్ని తక్షణం మిల్లులకు తరలించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన గన్నీ బ్యాగులు, ఇతర సహాయాన్ని జిల్లా అధికార యంత్రాంగం అందిస్తుందన్నారు. పంట పొలాల్లో నీరు బయటకు పోవడానికి కాలువలు ఏర్పాట్లు చేసుకోవాలని.. ఒకవేళ చేను పడిపోతే నిలబెట్టి 3-4 దుబ్బులు కలిపి కట్టలుగా కట్టుకోవాలని సూచించారు. కోసిన వరి పనలు నీటిలో మునిగితే గింజలు తడిచి మొలకెత్తి, రంగు మారే అవకాశముందని.. అందువల్ల రైతులు అధికారుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనల మీద ముఖ్యంగా కంకుల మీద పడేటట్లు 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటిలో కరిగించి ఆ ద్రావకాన్ని పనలు, కంకులపై చల్లడం వల్ల గింజలు మొలకెత్తకుండా ఉంటాయని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు.

కంట్రోల్ రూం ఏర్పాటు:- వర్షాల ప్రభావంతో చెట్లు, స్తంభాలు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్రగా ఉండాలని.. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, రహదారులు, భవనాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్టడా ఎలాంటి ప్రమాదం జరక్కుండా చూడాలన్నారు. 18004253077 నంబరుతో జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తుందని.. ప్రజలు ఈ నెంబర్ కు ఫోన్ చేసి తమ అర్జీలు తెలియజేయవచ్చని తెలిపారు. మండల అధికారులు అందరూ తమ తమ ప్రధాన కార్యస్థానాల్లో సహాయ చర్యల నిమిత్తం విధిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఏ సమస్య ఎదురైనా వెంటనే చక్కదిద్దేందుకు విపత్తు నియంత్రణ అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అన్ని కమ్యూనికేషన్ వ్యవస్థలు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసే స్థితిలో ఉంచాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ ఆదేశించారు.

## 7న రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల (తూర్పు, పశ్చిమ) ఆర్యవైశ్యప్రతినిధుల ఆత్మీయ సమావేశము



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఆర్య వైశ్య ప్రతినిధుల ఆత్మీయ సమావేశం ఈనెల 7న రాజమండ్రి ఆనం కళాకేంద్రం లో జరుగుతుందని ఈసమావేశంలో కాకినాడ ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కాకినాడ ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ప్రతినిధి పెద్ది రత్నాజీ పిలుపునిచ్చారు. స్థానిక వైఎంవిఏ భవన్ లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకొళపు శివరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే ఈసమావేశంలో ఉభయ గోదావరి జిల్లాల్లో వున్న ఆర్యవైస్యుల సమస్యలు పరిష్కారం,అభివృద్ధి, ఐక్యత, తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ సమావేశంలో రాజకీయాలలో రాష్ట్ర నాయకత్వం వహించే విధంగా ఆంధ్రప్రదేశలో రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్రలలో తీసుకోవలసిన చర్యలపై నిర్ణయాలు వుంటాయని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహత్మగాంధి, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన పొట్టి శ్రీరాములు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వంటి ఎందరో మహానుభావులు జన్మించిన కులంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.రాష్ట్రంలో రోశయ్య స్మృతివనం ఏర్పాటు కు కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైఎంవిఏ అధ్యక్షుడు లింగమల్లు కృష్ణమూర్తి, కంతేటి కాశీ, టి. సుబ్రహ్మణ్యం, హరనాథ్, సాయిరాం, కనకరాజు, మాధవరావు,పలువురు వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పై అవగాహన



గుర్ల: జమ్మూ గ్రామంలో క్యాన్సర్ వ్యాధి పై అవగాహన, వ్యాధి నిర్ధారణ మరియు సకాలములో వైద్య సదుపాయం కల్పించు విషయమై జిల్లా కలెక్టర్ సూచనలు అనుసరించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతి శనివారం ఒక గ్రామములో అవగాహన కల్పించబడుచున్నది. ఇందులో బాగంగా ఈ దినము జమ్మూ గ్రామం , గుర్ల మండల ములో అవగాహన కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ చైర్మన్ కె ఆర్ డీ ప్రసాద్ రావు వైద్య బృందం డా.వంశీదర్ తేట్టంగి ప్రాథమిక కేంద్రం వైద్యులు డా. స్వప్న గారు పాల్గొని గ్రామ స్థులకు క్యాన్సర్ సంబంధిత పూర్తి సూచన లను , సలహాలను అందించినారు. గ్రామ సర్పంచ్ నరసింహ మూర్తి సెక్రెటరీ గోవింద సచివాలయం సిబ్బంది రెడ్ క్రాస్ ఫీల్డ్ సిబ్బంది,గౌరి శంకర్, రమణ పాల్గొన్నారు.

# స్పందనకు 102 అర్జీలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం స్పందనలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ..డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణబీ బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.పీ.ఎస్.సుబ్బలక్ష్మి, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు కె.మనోరమలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-102 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా విజ్ఞాపనల కార్యక్రమం స్పందనకు వచ్చిన అర్జీలను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి... సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు.

పంచాంగం

| | |
|---|---|
| మంగళవారం 02-05-2023 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| ఉత్తరాయణం వసంత రుతువు | |
| వైశాఖ మాసం | |
| తిథి | : శు. ద్వాదశి రా. 09.34 |
| నక్షత్రం | : ఉత్తర రా. 06.34 |
| వర్జ్యం | : రా. 03.30 ల 05.11 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# నరేంద్ర వర్మ అక్రమ అరెస్ట్

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జగనసుర కార్యక్రమం చేపట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినందుకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మని పోలీసులు అరెస్టు చేసి బాపట్ల టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించారు..కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అరెస్ట్ ను అడ్డుకొంటూ నరేంద్ర వర్మ గారికి రక్షణ గా నిలిచారు..కార్యకర్తల వలయాన్ని ఛేదించి పోలీసులు నరేంద్ర వర్మ గారిని అరెస్ట్ చేయగా కార్యకర్తలు ర్యాలీగా పోలీసు స్టేషన్ కు చేరుకొని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయనను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు..

## మూడో దశ ఉద్యమానికి ఏపీ ఉద్యోగ సంఘాలు సిద్ధం... సీఎస్ కు నోటీసు

ఇటీవల రెండో దశ ఉద్యమ కార్యాచరణ ముగించిన ఏపీ ఉద్యోగ సంఘాలు మరోసారి ఉద్యమానికి సిద్ధవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఏపీ జేఏసీ అమరావతి నేతలు రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డికి మూడో దశ ఉద్యమ కార్యాచరణ నోటీసును అందించారు.

ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ, ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం భేటీ వివరాలను సీఎస్ కు తెలియజేశామని వెల్లడించారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీఎస్ ను కోరామని తెలిపారు. కొత్త డీఏ వెంటనే ఇవ్వాలన్న డిమాండ్ ను సీఎస్ ముందుంచినట్టు బొప్పరాజు వివరించారు.

తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 8 నుంచి ఉద్యమ కార్యాచరణ మళ్లీ కొనసాగుతుందని వెల్లడించారు. మూడో దశ కార్యాచరణలో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 30న ఉద్యోగుల సమస్యలపై నిరాహార దీక్ష ఉంటుందని పేర్కొన్నారు.


తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో
ప్రశాంతమైన నివాసం.





తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 40 లక్షల రూపాయలకే (రెండుగదుల రిసార్ట్) ప్రతీ రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస్ మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు).

పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

రిసార్ట్ అద్దెకు ఇచ్చి లభించు అద్దెలో సగభాగం ఏరోజుకారోజు లభించే సౌకర్యంతో బాటు ఈ విధమైన ఒప్పందంలో రిసార్ట్ కొనుగోలుదారుకు ఏటా 15 రోజుల ఉచిత వసతి సౌకర్యం కూడా లభిస్తుంది. ఏడాది పొడవునా విద్యుత్, పారిశుధ్యం వంటి నిర్వహణ ఖర్చులు రిసార్ట్ యాజమాన్యం భరిస్తుంది.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

సింగిల్ బెడ్‌రూమ్ : రూ. 30లక్షలు
డబుల్ బెడ్‌రూమ్ : రూ. 40లక్షలు

మార్కెటింగ్ ఏజెంట్లకు స్వాగతం
9393949345

# ఘనంగా వై.వి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీతమ్మధార , అల్లూరి సీత రామరాజు విగ్రహం జంక్షన్ వద్ద విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మరియు తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ద్రోణంరాజు శ్రీవత్సవ

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు , కె.కె రాజు , కటమురి సతీష్ , బాణాల శ్రీనివాస్, పెడాడ రమణి కుమారి , పిల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ సత్యవతమ్మ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్. సత్యవతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందకు పార్లమెంటు నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చారు. ఆమె శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రముఖ వైద్యులు ఎన్టీఆర్ వైద్యశాల డైరెక్టర్ "డా"జి రామ్మూర్తి,వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు.సచివాలయ కన్వీనర్ కొణతాల మురళీ కృష్ణ.యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్ పార్టీ అనకాపల్లి అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు

పట్టణ కార్యదర్శి గైపూరి రాజు..

ఉగ్గిన అప్పారావు,. వీరితోపాటు పలువురు పట్టణ ప్రముఖులు, పాత్రికేయులు డాక్టర్ సత్యవతికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి డాక్టర్ సత్యవతి డాక్టర్ కె విష్ణుమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# జివిఎంసిలో "స్పందన"కు 28 వినతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 5, మూడవ జోన్ కు 3, నాల్గవ జోన్ కు 2, ఐదవ జోన్ కు 6, ఆరవ జోనుకు 5, ఎనిమిదవ జోన్ కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 3 ఫిర్యాదులు, మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో రెవెన్యూ నకు 3, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 18, ఇంజినీరింగ్ కు 5 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ %a% ఎ.ఓ మల్లికాంబ, చీఫ్ సిటీ ప్లానర్ బి సురేష్ కుమార్, సెక్రటరీ పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మజ, డిపిఓ చంద్రిక, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజాబీష్టానికి వ్యతిరేకంగా వైకాపా ప్రభుత్వ నిర్ణయం తీసుకోదు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): గిరిజన ప్రజాభిషానికి వ్యతిరేకంగా వైకాపా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయము తీసుకోదని, ముఖ్యంగా పీసా కమిటీ తీర్మానం లేకుండా మన్య ప్రాంతంలో ఎటువంటి నిర్మాణం జరగదని తెలిసినప్పటికీ ప్రతిపక్షాలు గిరిజన ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బోయ వాల్మీకులు, బెంతు ఒరియలు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వంటి వాటిపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం వందకు వందశాతం సమస్యలు పరిష్కరించింది అని చెప్పను గానీ, మన్య ప్రాంతంలో క్షేత్ర స్థాయి సమస్యలను కూడా తమ ప్రభుత్వం గమనిస్తుందన్నారు. బోయ వాల్మీకి, బెంతు ఒరియల సమస్య అనేది అందరికీ తెలిసిన సమస్య అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతుల వలన గిరిజనులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది కనుక ఆ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సమస్యల వలన ప్రభుత్వ పథకాలపై ఏ గ్రామానికి వెళ్ళినా ఇబ్బందికరంగా ఉందని, ఈ విషయమై ప్రభుత్వం కచ్చితంగా పునరాలోచన చేయాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రతిపక్ష పార్టీలతో సహా ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదన్నారు. తెదేపా చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు కూడా సత్ఫలితాలను ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో ఏదైనా లోపం ఉన్నా వాటిని ఎదిరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే పాత్ర ప్రతిపక్షాలు పోషించలేక పోయాయన్నారు. అధికారం చేపట్టాలని ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలేవీ ప్రజల్లో మమేకం అవ్వలేకపోతున్నాయని, దాని కారణంగా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రతిపక్ష పార్టీలు అభద్రతాభావంతో ప్రజలలో భయాందోళనలు రేకెత్తిస్తున్నారన్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పడం వలన ప్రభుత్వంపై బురద జల్లెందుకు కొన్ని రాజకీయ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం ఎక్కడా సేకరణ గాని, డిపిఆర్ గాని సిద్ధమవలేదని ఏవి రెడీ అవ్వకుండానే హైడ్రో పవర్ ప్రాజెక్టు వస్తుందని, 32 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని ప్రజల్లో భయాందోళన రేకెత్తించి లబ్ధి పొందాలని చూడడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందన్నారు. తాను సమగిరిలో పర్యటించినప్పుడు కూడా ప్రజలతో డిపిఆర్ రెడీ అవ్వలేదని, పిసా తీర్మానం లేకుండా ఈ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు నిర్మించడానికి కుదరదని వివరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సెక్షన్ 5 ప్రకారం ప్రభుత్వాన్ని కూడా ఒక ప్రైవేటు సంస్థ గానే పరిగణిస్తామని,. కాబట్టి పీసా కమిటీ తీర్మానం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగబోదని గిరిజనులు గుర్తించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు చింతపల్లి, జికె వీధి ఎంపీపీలు అనూష దేవి, బోయిన కుమారి. జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, స్థానిక సర్పంచ్ పుష్పలత, బ్యూటీషియన్ డైరెక్టర్ సత్యవతి, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, వివిధ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించాలి






అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందిన జార్జ్ క్లబ్ ఆవరణలో జార్జి క్లబ్, అనకాపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ సంయుక్తంగా నాలుగు రోజులు పాటు నిర్వహించిన ఉత్తరాంధ్ర ఉభయగోదావరి జిల్లాల 45 ప్లస్ డబుల్స్ టెన్నిస్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దాడి రత్నాకర్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పోటీల నిర్వహకులు అనకాపల్లిలో జాతీయస్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహించాలని ఆకాంక్షించారు. పోటీల నిర్వహణకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. 1985లో అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ స్థాయి ఖో ఖో పోటీలు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు నేతృత్వంలో జరిగాయి అన్నారు. అనకాపల్లి క్రీడలకు పెట్టింది పేరని, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణలో కూడా రాష్ట్రంలోనే పేరుగాంచిందన్నారు. జార్జి క్లబ్ క్రీడ, కళా రంగాలను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. క్లబ్బును ఫ్యామిలీ హబ్ గా రూపొందించాలన్నారు. పోటీల్లో ప్రధమ, ద్వితీయ విజేతలుగా విజయనగరం చెందిన టి రామారావు, ఎం వి ఎల్ ఎన్ రాజు, విశాఖపట్నం చెందిన రవిశంకర్, తిలక్ గెలుపొందారు. సెమీ ఫైనల్స్ లుగా కేస్ రాజు, ఈ కిరణ్, జి రాజ్ కుమార్ లకు శ్రీధర్ రత్నాకర్ చేతుల మీదులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్స్ దాడి ఈశ్వరరావు, గంటి రవి కుమార్, డాక్టర్ కే ఎన్ గాంధీ, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, మళ్ళ చంద్రశేఖర రావు, డిఆర్ఓ పి వెంకటరమణ 80 కార్పొరేటర్ కొణతాల భాస్కర్, విల్లూరి అప్ప స్వామినాయుడు మాస్టారు, ఆళ్లశ్రీరామకృష్ణ, సరిసాసీతామహేశ్వర రావు పాల్గొన్నారు.

## ప్రదాని మోది 100వ మన్ కీ బాత్ వీక్షించిన గాజువాక బీజేపి నాయకులు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం పాత కర్ణవానిపాలేం లో గల గాజువాక బిజెపి కార్యాలయంలో పార్టీ పెద్దలు మరియు కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు సూచన మేరకు ప్రతిష్టాత్మకమైన మన్ కి బాత్ 100వ ఎపిసోడ్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష్య ప్రసారం ద్వారా వారి ప్రసంగం గాజువాక నాయకులు వీక్షించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మహిళా మొర్చ ఉత్తరాంధ్ర జోనల్ ఇంఛార్జి మరియు మన్ కి బాత్ జిల్లా ఇంఛార్జి అయిన శ్రీమతి రోహిణి సీనియర్ నాయకులు బాట శ్రీనివాస్, SC మొర్చ కోనసీమ జోనల్ ఇంఛార్జి శ్రీమతి కట్ట పద్మ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి భువనేశ్వరి, మండల అధ్యక్షులు కె.అప్పలరాజు, మండల కార్యదర్శి గొందేసి గురప్ప, వార్డు అధ్యక్షులు జీలకర్ర రమణ, రంజిత్, బూత్ అధ్యక్షులు నూకరాజు, రామస్వామి, రామునాయుడు, ప్రభు, శిరీష్ మరియు పాతకర్నవానిపాలెం శక్తికేంద్ర నాయకులు 107 బూత్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పితృవియోగం చెందిన ఉక్కు ఓబిసి కార్యదర్శి గెద్దాడ అప్పలరాజుని పరామర్శించిన తిప్పల నాగిరెడ్డి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 85 వార్డు అగనంపూడి పునరావాస కాలనీ పెదమడక స్టీల్ ప్లాంట్ ఓ బి సి కార్యదర్శి వైయస్సార్సీపి టి యు నాయకులు గెద్దాడ అప్పలరాజు తండ్రి మాజీ సైనికులు గెద్దాడ అప్పారావు (80 సం:)ఏప్రిల్ 19వ తేదీన మరణించడం జరిగినది మే ఒకటో తేదీ న అయన స్వగృహం వద్ద పెద్దకర్మ కార్యక్రమనికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి కీర్తిశేషులు గెద్దాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 85 వార్డు కార్పొరేటర్ శ్రీమతి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అగరంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు అగనంపూడి సిడబ్ల్యుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి ఎస్ ఎన్ మూర్తి ఈపీఎస్ కన్వీనర్ కొలిపాక అప్పారావు శ్రీ సత్య సాయి భజిరమండలి అగనంపూడి జోన్ సహాయ కోఆర్డినేటర్ విందుల వరహాలు వైఎస్ఆర్సిపి నాయకులు నక్క రమణబాబు టిడిపి నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు అగనంపూడి నటరాజ కళా సమితి అధ్యక్షులు కట్ట పైడిరాజు పెదమడక సచివాలయం కన్వీనర్స్ గెద్దాడ సత్యవతి గెద్దాడ రత్నం స్టీల్ ప్లాంట్ ఓబిసి నాయకులు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామ పెద్దలు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# భారీగా సారా పులుపు ధ్వంసం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ఈ పంచాయతీ కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా స్తావరాలు మీద దాడులు నిర్వహించినట్టు స్టేషన్ ఎస్ ఐ ఏ. విభూషణ రావు తెలిపారు. వివరాలు లోకి వెళితే శనివారం సాయింత్రం



కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధి R.కొత్తూరు గ్రామం చివర సరుగుడు తోటలో నాటు సారా తయారీకి అవసరం అయ్యే బెల్లం పులుపు మూడు స్థలాలల్లో 22 డ్రమ్ములతో గుర్తించి సుమారు 2500 లీటర్ల నాటు సారా పలుపు మరియు తయారీ వస్తువులను ధ్వంసం చేయడం జరిగిందిని కొత్తకోట ఎస్ ఐ ఏ. విభూషణ రావు తెలిపారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అయన తెలిపారు.

# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఆద్వర్యంలోశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వైశాఖ శుద్ధ దశమి జన్మదినం మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున అమ్మవారికి పల్లకి ఊరేగింపు లో అమ్మవారి నామభజన సంకీర్తనలతో మేళ తాళాలు పట్టణ పురవీధి గుండా తిరు వీధి మహోత్సవం జరిగింది. ఆలయ ఆవరణలో గోపూజ, నిత్య ప్రార్ధనలు, శ్రీ నగరేశ్వరస్వామి, శ్రీ జనార్ధన స్వామి వారికి అభిషేకాలు అర్చనలు, అమ్మవారి ఉత్సవ మూర్తికి భక్తులు ఇచ్చే ఆలయ మండపంలో ధాన్యాభిషేకం, అనంతరం అమ్మవారి మూలవిరాటకు లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం, పేదలకు చీరల పంపిణీ, అన్న సమారాధన, సాయంత్రం 102 రకాల స్వీట్లు అమ్మవారి సారి ఊరేగింపు, భక్తి సంకీర్తనలు, అమ్మవారి ఊంజల సేవ ఘనంగా నిర్వహించారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా పారిశుద్ధ పనులు



రావికమతం, (విశాఖ సమాచారమ్): కవగుంట గ్రామ పంచాయితీలో సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు శరవేగంగా జరుగతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పురవీధులలో కాలువల లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించడం జరుగుతుందన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకుగాను ఎప్పటికప్పుడు మురికి కాలువలను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే తమ ధ్యేయమన్నారు. స్వచ్ భారత్ లో భాగంగా ప్రతి రోజు కాలువలు, బోర్లు, కుళాయిలు, రక్షిత మంచినీటి పథకం వద్ద ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల నివారణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు.

## అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి. గంగాధర్‌కి నియామకం



అరకులోయ, (విశాఖ సమాచారమ్): సోమవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి చైర్ పర్సన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరకు వేలి నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు. అరకు వేలి మండలము లోతేరు పంచాయతీ. లోతేరు గ్రామానికి చెందిన. పాంగి గంగాధర్ తండ్రి రామచందర్.కు. అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి కృషి చేయాలని. జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు కార్యకర్తలకు కలుపుకొని కలిసిమెలిసిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం. పూర్వ వైభవానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ. అరకు వేలి నియోజకవర్గ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి సలహా సూచనలు . తెలియజేశారు ఈ సందర్భంగా అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపరంగి వెంకటబాబు మీడియా మిత్రులకు ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నాటు సారా పట్టివేత



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నపాచిలా గ్రామం లో సారా విక్రయం జరుగుతుందని కచ్చిత సమాచారం మేరకు రావికమతం ఎస్ ఐ ఉమా మహేశ్వరావు దాడులు నిర్వహించడం జరిగిందని ఈ దాడుల్లో అదే గ్రామం కీ చెందిన దొడ్డి గోవింద్ అనే వ్యక్తి నుండి 5లీటర్లు సారా స్వాదిన పరుచుకుని అతనిపై కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేసినట్లుగా రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వరరావు తెలిపారు ఎక్కడైనా సారా క్రయవిక్రయాలు బెల్లం పులుపులు, ఉన్నటులయితే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యం గా ఉంచుతామని అయన విలేకరులకు తెలిపారు.

# స్పందనకు 80 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 80 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 48 ఉన్నాయి. హౌసింగ్ కు 03, వైద్య ఆరోగ్య శాఖ కు 6, గ్రామ, వార్డ్ సచివాలయాలకు 12, డి.ఆర్.డి.ఏ.కు 3 కాగా మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు. పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. డి.ఆర్.ఓ. గణపతిరావు, ఎస్.సి కార్పొరేషన్ ఈ.డి సుధారాణి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

## మే 3 నుంచి శ్రీ గౌరీ గ్రంథాలయంలో కంప్యూటర్, డ్రాయింగ్ శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం లో ఉన్న శ్రీ గౌరీ గ్రంథాలయంలో మే 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి కంప్యూటర్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులు సర్టిఫికేట్ ఇన్ కంప్యూటర్ కాన్సెప్ట్స్, ఎంఎస్ ఆఫీస్ (ఫండమెంటల్స్, విండోస్, ఎంఎస్-వర్డ్), ఎంఎస్-ఎక్సెల్ (ఎంఎస్ పవర్ పాయింట్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్) తదితర కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నామని ఆయన చెప్పారు. తరగతులకు హాజరు కాదలచిన విద్యార్థులు ముందుగా తమ పేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. వేసవి సెలవులను పురస్కరించుకుని నెల రోజులు నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులను విద్యార్థులు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

**4 నుంచి చిత్ర లేఖనం శిక్షణ**

అదేవిధంగా మే 4వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చిత్ర లేఖనం (డ్రాయింగ్) ఉచిత శిక్షణా తరగతులు కూడా జరగనున్నాయన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 9247187355, 9247166511 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో వెంకటరమణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైభవంగా దీపారాధన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం నిదానం దొడ్డిలో వెలసిన శ్రీ కామాక్షి దేవి ఆలయంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు, దీపారాధన ఘనంగా జరిగింది. ఆలయ నిర్వహకులు ఓం ఆకారంలో దీపోత్సవం నిర్వహించారు, ప్రత్యేక పూజలు చేసి అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు సోమవారం దీపారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి శ్రీదేవి, పట్టణం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు ,కోశాధికారి పాన్నాడ వెంకట సత్య నరసింహచారి , పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రారంభమైన జనసేన ప్రజాబాట





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు జనసేన ప్రజా బాట కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు పట్టణంలోని 83,84వార్డుల కు చెందిన కోట్నివీధి రామాలయాన్ని పరుచూరి దర్శించి కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా వీధి లో ప్రతీ ఇంటికి వెళ్లి పార్టీ కరపత్రాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయడానికి అందరూ తమ ఓటు ని గాజు గ్లాసు పై వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రాంత మహిళలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతీ చోట హారతులు పట్టి భాస్కరరావు ఆశీర్వదించారు. ప్రజా బాట కార్యక్రమం తో ఆ ప్రాంతం అంతా పండగ వాతావరణం నిండిపోవడం తో జనసైనికులు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, జనసైనికులు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శివ కేశవులు ఆలయంలో వార్షిక కళ్యాణం మహోత్సవం





**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీ శివ కేశవ ఆలయల్లో ఈరోజు వార్షిక కల్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు శాస్త్ర బద్ధం గా నిర్వహించడం జరిగింది. సోమవారం ఉదయం 9:10 నిమిషాలకు శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజలింగేశ్వర స్వామి వారికి.,శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత కేశవ స్వామి వారికి,కొత్తకోట శివకేశవుల ఆలయంలో ఒకే వేదిక మీద వేరువేరుగా వార్షిక కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పెనుగొండ నానాజీ దంపతులు, పెనుగొండ నూకయ్య శెట్టి దంపతులు, గుమ్మడు దొరబాబు దంపతులు, ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.అత్యంత కొలహాల వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.శివాలయం అర్చకులు శాస్త్రి, కేశవాలయం అర్చకులు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## అభ్యర్థులు, యజమానుల అవసరాలను తీర్చడానికి 'సీఎఫ్ఏ ఇనిస్టిట్యూట్' సీఎఫ్ఏ ప్రోగ్రామ్‌కు ముఖ్యమైన మెరుగుదలను ప్రకటించింది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇన్వెస్ట్మెంట్ ప్రొఫెషనల్స్? గ్లోబల్ అసోసియేషన్ 'సీఎఫ్ఏ ఇనిస్టిట్యూట్' ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తునే ఉంటామని సంస్థ సీఈవో మార్గరెట్ ఫ్రాంక్లిన్ తెలిపారు. 1963లో అది ప్రారంభమైనప్పటి నుంచి సీఎఫ్ఏ ప్రోగ్రామ్‌కి మేము చేసిన అత్యంత ముఖ్యమైన మార్పులు. భవిష్యత్తు ఇన్వెస్ట్మెంట్ ప్రొఫెషనల్స్ కి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. యజమానులు, అభ్యర్థులు,, పరిశ్రమల నుంచి నేరుగా ఫీడ్?బ్యాక్ పొందడానికి విస్తృతమైన పరిశోధన నిర్వహించామని పేర్కొన్నారు. ఉపాధి కోసం మార్కెట్‌లో పైచేయి పొందడానికి అభ్యర్థులు అనూహ్యంగా ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్?లో సుదీర్ఘమైన విజయవంతమైన కెరీర్ పై అభ్యర్థులు గంభీరంగా ఆలోచిస్తున్నారని సీఎఫ్ఏ ప్రోగ్రామ్ స్పష్టంగా సూచిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా సీఎఫ్ఏ ఇనిస్టిట్యూట్ హెడ్ ఆరతి పోర్వాల్ మాట్లాడుతూ సీఎఫ్ఏ ప్రోగ్రామ్ ద్వారా ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ పరిశ్రమ కోసం టాలెంట్ పూల్‌ను అభివృద్ధి చేయడానికి సీఎఫ్ఏ ఇనిస్టిట్యూట్ కట్టుబడి ఉందన్నారు. పరిశ్రమ గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన మార్పును చవిచూసిందన్నారు. ఈ మెరుగుదలలు ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ ప్రొఫెషనల్స్?ని ఒక అడుగు ముందు ఉంచడానికి ఉద్దేశించబడ్డాయన్నారు. సీఎఫ్ఏ ప్రోగ్రామ్ అభ్యర్థులు జాబ్-కోసం సిద్ధంగా ఉంటారన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం నేర్చుకోవడం తో పాటు స్పెషలైజ్డ్ మార్కెట్ విభాగాల్లోని డెవలప్మెంట్స్?కు అనుగుణంగా ఉంటారని తెలిపారు. ప్రోగ్రామ్ కరిక్యులమ్?ని మరింత షార్ప్?గానూ మరింత స్మార్ట్?గానూ చేయడానికి మార్పుల్లో నేర్చుకునే కొత్త పద్ధతులు కూడా చేర్చబడ్డాయని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం https://evolve.cfainstitute.org, ని సందర్శించాలని కోరారు.

## అన్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది జేఈఈ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించిన 14000 మంది విద్యార్థులు

**భారత్, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అత్యంత కఠినమైన పరీక్షలు అనగానే మనకు గుర్తుకువచ్చేవి జేఈఈ, నీట్, ఇలాంటి పరీక్షలన కూడా చాలా ఎదుర్కొంటూ అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు కొంతమంది. విద్యార్థులు, దానికి కారణం... భారతదేశంలో అగ్రగామి సంస్థగా పేరు తెచ్చుకున్న అన్ అకాడమీ. భారతదేశంలో చాలా వేగంగా విస్తరిస్తున్న ఆన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ అనగానే అందరికి గుర్తుకువచ్చేది అన్ అకాడమీ. జీఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎంతోమంది విద్యార్థుల ఆకాంక్షలను తీర్చిన జన్ అకాడమీ... తాజాగా ప్రకటించిన జేఈఈ అర్హత పరీక్షల్లోనూ సత్తా చాటింది. అన్ ఆకాడమీలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ పాఠాలు నేర్చుకున్న దాదాపు 14000 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్, 2023 పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించారు. తద్వారా అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారు. ఇక అన్ అకాడమీ ద్వారా పాఠాలు నేర్చుకుని టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఒక్కసారి చూస్తే... ఇషాన్ ఖండేవాల్ (ఆల్ ఇండియా ర్యాంకు 11), దేషాంక్ ప్రతాప్ సింగ్ (ఆలిండియా ర్యాంకు 12), నిపున్ గోయల్ (ఆలిండియా ర్యాంకు 13) ఉన్నారు.

దాదాపు 150కి పైగా విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారు. 120 మందికి పైగా విద్యార్థులు 99.9 శాతానికి పైగా మార్కులు సాధించారు.

**పరీక్ష ఫలితాల్లో కీలక విషయాలు:-**

**టాప్ 10లో 5గురు విద్యార్థులు**

99.9 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 120 మందికి పైనే

99 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 1450 మందికి పైనే టాప్ 1000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 91 మంది.

జేఈఈ పరీక్షకు సిద్ధమవ్వాలంటే అందుకు ప్రముఖ అన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ అయినటువంటి అన్ అకాడమీ కచ్చితంగా కావాల్సిందే.

# వడ్లపూడిలో ఘనంగా మే డే వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి నిర్వశిత కాలనీలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ రామ భవన నిర్మాణం కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైసీపీ సీనియర్ నాయకులు వి. వి. ఎస్ యమ్ రాజా,మాడిశ అప్పలరాజు లు పాల్గొని జండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మాడిశ అప్పలరాజు మాట్లాడుతూ కార్మికుల పని గంటల పోరాట ఫలితం మే డే అని, కార్మికుల శ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా జరిగిన జాతీయ కార్మిక ఉద్యమ స్మారకం నేడు కార్మికుల 8 గంటల పని దినం అని అన్నారు.అందుకే మే 1 న కార్మికులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా మే డే ని చేసుకుంటారన్నారు.చారిత్రాత్మక చరిత్ర కలిగిన దినం మే డే అని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు వి. వి ఎస్ యమ్ రాజా,సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ

## 183వ రోజు అన్న క్యాంటీన్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో లిబాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 183వ రోజు బాపట్ల కి చెందిన కి.శే.లికుర్రా హిమసాగర్ జ్ఞాపకార్థం వారి తల్లి కుర్రా సుజాత సహకారంతో దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు లినరేంద్ర వర్మలి గారు ధన్యవాదాలు తెలియజేశారు.

# నూకాంబిక అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తజనం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు కలలో వచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ముడుపులు మొక్కుబడులు తీర్చుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు గట్టి ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.


# నూకాంబిక అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తజనం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు కలలో వచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ముడుపులు మొక్కుబడులు తీర్చుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు గట్టి ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.


# జనసేన పార్టీ నాదేండ్ల మనోహర్ కార్మికులకు అండగా ఉంటాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగ దుర్గా ప్రశాంతి ,మే డే సందర్భంగా శ్రీహరిపురం కార్మిక భవనాన్ని సందర్శించి అక్కడున్న కార్మికులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఈ యొక్క వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు తీవ్రమైన బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. జనసేన పార్టీ కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమం అనంతరం 50 మంది భవన నిర్మాణం కార్మికులకు రైస్ బాగ్స్ పంచడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో విశాఖ నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషా కిరణ్ గారు,సింహాచలం, అద్దాల రాము, మోహన్, పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అదీప్



పరవాడ, (విశాఖ సమాచారమ్): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వై.వి సుబ్బారెడ్డి కి సోమవారం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఠాపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే పతాకవిష్కరణ




పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ప్రసాదరావు భవనం వద్ద ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మేడే పతాకవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వనాథం రాజు. చిన్న మాట్లాడాతూ ఈ రోజున పని గంటలు విధానాన్ని రద్దు చేయాలని చికాగో నగరంలో ప్రాణాలర్పించిన కార్మికులను మరువకూడదని కార్మికులంతా ఏకం అయితే పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప ఈరోజు ప్రభుత్వాలు కార్మికుల తీరమైంది అన్యాయం చేస్తూ కార్మిక హక్కు చట్టాలను రద్దు చేసే పనిలో బిజెపి ప్రభుత్వం ఉన్నదని దీన్ని కార్మికులంతా తిప్పి కొట్టాలని పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కే నాగేశ్వరరావు డాక్టర్ సూర్య నారాయణ జి వీరబాబు డి సత్యనారాయణ అర్జునరావు జిఎస్ భాస్కర్ ఎస్ శ్రీను సూర్యనారాయణ భవాని రామలక్ష్మి డి గోపాలకృష్ణ నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## గిరి రైతులు వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోండి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): గిరిజన పివిటిజి కులాల రైతులకు పాడేరు ఐటిడిఎ ద్వారా అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయం నిర్వహించుకునేందుకు వెసులుబాటుగా ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బెన్నవరం సచివాలయం కన్వీనర్ బచ్చుల బొజ్జన్న దొర అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీ పరిధిలోని గొచ్చపల్లి, పోతురాజు గుమ్మల గ్రామాల గిరిజనులకు ఆదివారం దుక్కి దున్నే యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఉప కులమైన పివిటిజి గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగానే పాడేరు ఐటిడిఎ ద్వారా గిరి రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ యంత్రాలతో వ్యవసాయ పనులు సులభతరంగా చేసుకుని, నిపుణులైన వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించి లాభ పడాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో గిరి రైతు వంతల బుజ్జిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైవి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులుగుడివాడ అమర్నాథ్ పిలుపుమేరకు స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి వై.వి. సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు జన్మదిన కేకును కోసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సచివాల ఇన్చార్జ్ కొణతాల మురళీకృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, వైకాపా పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, సింహాచలం దేవస్థానం ధర్మకర్త పంచాడ పద్మ, పార్టీ నాయకులు ఉగ్గిన అప్పారావు, డొంక సత్తిబాబు, దొడ్డి హరిబాబు, మేడిశెట్టి గణేష్, సోమిశెట్టి భార్గవ్, కోలా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మామిడివానిపాలెం,కన్నూరు గ్రామాల్లో సోమవారం సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని ముందుగా ఇంటింటి కుళాయి సుమారు 55 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేశారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. గత మూడు సంవత్సరాలుగా అర్హులైన ప్రతి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి, పిఎసిఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, గంతకోరు రవి, ఎంపీడీఓ హేమసుందరరావు, ఈవో ఆర్ డి పద్మజ, డి ఈ విజయ లక్ష్మి, ఏపిఎం కనకమ్మ, పంచాయతీ కార్యదర్శిలు శైలజ , హౌసింగ్ ఏఈ రెడ్డి , ఏపీవో భాగ్య లత, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లు , తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై సకాలంలో జవాబులు ఇవ్వాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులపై సకాలంలో స్పందించి అర్జీ దారులకు జవాబులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ కూడా దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులపై జిల్లాలో శాఖల పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ శాఖలు స్పందన అర్జీలు పరిష్కారంలో సంతృప్తికర శాతం ఎక్కువగా ఉన్నందుకు వారిని అభినందించారు. అదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా సంతృప్తికర సమాధానాలు, పరిష్కారాలు అందజేయాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈరోజు స్పందనకు 82 అర్జీలు వచ్చారు.

# ప్రాథమిక గ్రాడ్యుయేషన్ డే విజయవంతం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంవిపి శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర రీజినల్ ఇంచార్జి అహ్మద్ అలీ పాల్గొని విద్యార్థులందరినీ అభినందించి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లతో సత్కరించారు. విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయత్నాలకు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఆయన కోరారు. ఉత్తరాంధ్ర జోన్ ఏజీఎం ఎం.వి.సురేష్ విద్యార్థులందరినీ అభినందించారు. ప్రైమరీ కోఆర్డినేటర్ శైలజ 5వ తరగతి విద్యార్థులను సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్ వి.రమణి విద్యార్థులను అభినందించారు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు మరియు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమర్ ఇంచార్జి కె.వి.లక్ష్మి, డీన్ పి. ఆదినారాయణ మరియు సి.బ్యాచ్ ఇంచార్జి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న సమస్యలను, క్రైమ్ రేట్ తగ్గించేందుకు తమ వంతు కృషి చేస్తానని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ ఎస్సై వి.రమేష్ తెలిపారు



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఇచ్ఛాపురం రూరల్ ఎస్సైగా సోమవారం నూతన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, ఆంధ్రా ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన ఇచ్ఛాపురంలో అక్రమ రవాణా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరుగుతూ ఉంటుందని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ నియంత్రణ జరక్కుండా తగు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులు పరిశీలించి పరిష్కారం చేసేందుకు ప్రయత్నిస్తానని, ప్రజలతో మమేకమై, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కారం దిశగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తానని తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బందితో మాట్లాడారు.

## ఎంపీ సత్యవతమ్మ కు శుభాకాంక్షలు తెలిపిన పరవాడ వైకాపా నాయకులు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పార్లిమెంట్ సభ్యురాలు డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతమ్మ జన్మదిన సందర్భంగా వారి స్వగృహం నందు పరవాడ మండల వైకాపా నాయకులు రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. వీరితోపాటు మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు పైల పైడంనాయుడు, గండి వాసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 'మన్ కీ బాత్' చారిత్రాత్మక 100వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని

విజయవాడ, (పీఐబీ): విజయవాడలోని రాజ్ భవన్ లో "మన్ కీ బాత్" వందో కార్యక్రమంలో ప్రసంగించిన గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్‌బీ

పద్మ అవార్డు గ్రహీతలు, పలువురు రాష్ట్ర ప్రముఖులు, వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ఆహుతుల సమక్షంలో తన మునుపటి 'మన్ కీ బాత్' కార్యక్రమాల్లో పాల్గొన్నవారిని తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించిన గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ.

# 'మన్ కీ బాత్' చారిత్రాత్మక 100వ ఎపిసోడ్ ప్రసారం

విజయవాడ, (పీఐబీ): దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల రాజ్‌భవన్‌లలో 'మన్ కీ బాత్' చారిత్రాత్మక 100వ ఎపిసోడ్ ప్రసారం సందర్భంగా ఈ ఆదివారం ప్రత్యేక ప్రదర్శన కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ గౌరవ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ విజయవాడ లోని రాజ్ భవన్‌లో కార్యక్రమానికి అధ్యక్షత వహించారు, పద్మ అవార్డు గ్రహీతలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షకులతో పాటు పలు ఆవిష్కరణలను చేసిన, మన్ కీ బాత్ మునుపటి ఎపిసోడ్‌లలో పాల్గొన్న వారి గురించి స్ఫూర్తిదాయకమైన కథనాలను ప్రధాని ఆహుతుల సమక్షంలో ప్రత్యేకంగా పంచుకున్నారు.

ఆల్ ఇండియా రేడియో ద్వారా, గౌరవనీయులైన ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం సామాజిక-ఆర్థిక, సాంస్కృతికంగా విభిన్నమైన జనాభాను చేరుకోవడమే కాకుండా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక విషయాలపై సమాజానికి స్ఫూర్తిని, శక్తినీ అందించారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభం, వ్యర్థాల నిర్వహణ, ఇంధన సంక్షోభం వంటి సవాలు సమస్యలను పరిష్కరించడానికి అనుకూల వేదికైంది .

గవర్నర్ మాట్లాడుతూ, గౌరవనీయులైన ప్రధాన మంత్రి తన 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రజలతో విజయవంతంగా విశ్వాస ఆధారిత సంబంధాన్ని ఏర్పరచుకోగలిగారనీ, ఆయన వారితో నేరుగా సంభాషిస్తున్నట్లు, సలహాలు ఇస్తున్నట్లు లేదా స్ఫూర్తి దాయక అనుభూతిని పొందారని అన్నారు. ఈ కార్యక్రామాన్ని ఆదర్శప్రాయమైన చర్య గా వారు అభివర్ణించారు.

'మన్ కీ బాత్' కార్యక్రమ సంచికలు, భాగాలు, నిజ జీవిత కథలు, అనుభవాల ద్వారా నిజమైన భారతదేశాన్ని ప్రతిబింబించే సందర్భాలని గవర్నర్ అన్నారు. 'మన్ కీ బాత్' ప్రతి భాగం విస్తృత ప్రజాదరణ తో పాటు, కార్యక్రమం ప్రసారమైన ప్రతిసారీ వేల స్పందనలను అందుకుంటుందని వివరించారు.

11 విదేశీ భాషలతో సహా 52 భాషలు, మాండలికాలలో మన్ కీ బాత్ అనువాదం, ప్రసారాన్ని చేపట్టి, దేశంలోని మారుమూల ప్రాంతాలకు అందించడంతోపాటు భారతీయ ప్రవాసులకు కూడా ఏకకాలంలో ప్రసారం చేయడం కోసం ప్రసార భారతి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. దూరదర్శన్ ప్రసార వ్యవస్థలోని 34 ఛానెల్‌లు, వందకి పైగా ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెల్‌లు ఈ వినూత్న కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రసారం చేసేందుకు ముందుకు వచ్చాయి.

గత ఎనిమిదేళ్లలో 99 ఎపిసోడ్‌ల విజయవంతమైన పరంపరలో, మన్ కీ బాత్ కార్యక్రమం ముఖ్యమైన సమస్యలపై అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక, జాతీయ కారణాలపై సరైన దిశల్లో చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ప్రేరేపించడానికి ప్రయత్నించిందని గవర్నర్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ భారత్ అభియాన్, బేటీ బచావో - బేటీ పఢావో, కోవిడ్-19 టీకా, హర్ ఘర్ తిరంగ ప్రజల నుండి అద్భుతమైన స్పందనను పొందిన మన్ కీ బాత్ ఎపిసోడ్‌లకు కొన్ని ఉత్తమ ఉదాహరణలు.

గవర్నర్ మాట్లాడుతూ, "ఈ ప్రత్యేక సందర్భంగా 'మన్ కీ బాత్' 100వ ఎపిసోడ్ మైలురాయిని పురస్కరించుకుని, గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ విశిష్ట పౌరులతో పాటు, రాష్ట్రానికి చెందిన ఇతర ప్రముఖులతో పాటు ఆయన 'మన్ కీ బాత్' మునుపటి సంచికలలో పాల్గొన్న వారినీ పలుకరించారు. సమాజానికి వారు చేసిన విశిష్ట సహకారం గుర్తింపు పొందినందున అందరినీ కలుసుకోవడం, ప్రత్యేక సందర్భంలో వారితో సంభాషించడం గౌరవంగా, ప్రత్యేకతగా భావిస్తున్నానని అన్నారు. అత్యున్నత స్థాయిలో, ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో అవార్డులను తెచ్చిపెట్టింది.

అంతకుముందు, విశాఖపట్నానికి చెందిన శ్రీ. సి.వి. రాజు, తన గ్రామంలో బాగా ప్రాచుర్యం పొందిన ఏటి-కొప్పాక బొమ్మలఘనతను వ్యాప్తి చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. చెక్కతో చేసిన ఈ బొమ్మల ప్రత్యేకత ఏమిటంటే, వాటికి ఎక్కడా కోణాలు, మూలలు ఉండవని అన్నారు. ఈ బొమ్మలు అన్ని వైపుల నుండి గుండ్రంగా ఉన్నాయి కాబట్టి పిల్లలకు గాయాలు అయ్యే అవకాశం లేదు. %జ. ఎ%. రాజు ఇప్పుడు తన గ్రామంలోని కళాకారులతో కలిసి ఏటికొప్పాక బొమ్మల కోసం ఒక విధమైన కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఆటోమొబైల్ మెటల్ స్క్రాప్‌తో శిల్పాలను రూపొందించడం ద్వారా చాలా ఆసక్తికరమైన పనులు చేస్తున్న విజయవాడకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ పడకంద్ర తన పనికి గౌరవప్రదమైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి గుర్తింపు లభించినందుకు చాలా సంతోషించారు. ఆయన రూపొందించిన భారీ శిల్పాలను పబ్లిక్ పార్కుల్లో ఏర్పాటు చేసి ప్రజలు ఎంతో ఉత్సాహంతో వీక్షిస్తున్నారు. ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ వేస్ట్ రీసైక్లింగ్‌తో ఇది వినూత్న ప్రయోగం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడంతో తన పనికి విస్తృత గుర్తింపు వచ్చిందని, తెలంగాణ, కేరళ సహా ఇతర రాష్ట్రాల నుంచి తనకు ఈ సందర్భంగా సంప్రదింపులు, స్పందన వస్తున్నాయని చెప్పారు.

నా ప్రియమైన దేశప్రజలారా అని సంభోదిస్తూ , మనస్ఫూర్తిగా ఎదగడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే మంత్రం మన విలువలు, మన సంస్కారం శ్రీ రాంభూపాల్ రెడ్డి గారి వల్లే మన దేశంలో ఎనలేనంత మంది ఈ మంత్రాన్ని తమ జీవిత లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు.

మన్ కీ బాత్ మునుపటి ఎపిసోడ్‌లలో ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురంకు చెందిన శ్రీ రామ్ భూపాల్ రెడ్డి గురించి ప్రధాని ఇంతకుముందు భాగాలలో ప్రస్తావించారు, తన పదవీ విరమణ తర్వాత సంపాదన మొత్తాన్ని పేద కుమార్తెల చదువు కోసం విరాళంగా ఇవ్వడం ప్రధానిని ఆశ్చర్యపరిచింది. ఆయన 'సుకన్య సమృద్ధి యోజన' కింద తన పొరుగున ఉన్న దాదాపు 100 మంది అమ్మాయిలకు ఖాతాలు తెరిచారు, దానిలో 25 లక్షలకు పైగా వారికి చేయ్యు ఇవ్వడం కోసం డిపాజిట్ చేశారు.

చిరుధాన్యాల కోసం మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలిపెట్టిన ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాకు చెందిన

శ్రీ కేవీ రామ సుబ్బారెడ్డిని మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రస్తావించారు. 'మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్బారెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, మిల్లెట్ యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించి, తక్కువ నీరు మరియు క్రిమిసంహారక మందులతో సులభంగా అందుబాటులో పొందవచ్చని అన్నారు. 2023 సంవత్సరాన్ని మిల్లెట్స్ సంవత్సరంగా ఐక్య రాజ్య సమితి గుర్తించింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాఫ్ట్ వేర్ ప్రొఫెషనల్ శ్రీ సాయి ప్రణీత్, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో రైతులకు సహాయం చేయడం ద్వారా వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం ద్వారా రైతులకు ఆయన చేసిన అద్భుతమైన సేవల కోసం ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావనార్హమైన చోటు సంపాదించారు. కొన్నాళ్లుగా వారికి వాతావరణ శాస్త్రంపై ఆసక్తి ఉండేది. కాబట్టి, అతను తన ఆసక్తిని, ప్రతిభను రైతుల సంక్షేమం కోసం ఉపయోగించాలని నిర్ణయించుకున్నారు , అవసరమైన సమాచారాన్ని స్థానిక భాషలో వివిధ మాధ్యమాల ద్వారా అందించారు. తన కృషిలో భాగంగా వాతావరణ నవీకరణలతో పాటు, ఆయన వివిధ వాతావరణ పరిస్థితులలో అనుసరించాల్సిన సూచనలను అందజేస్తారు. ముఖ్యంగా వరదల నుండి ఎలా సురక్షితంగా ఉండాలి లేదా తుఫాను లేదా పిడుగులను ఎలా నివారించాలి వాటి మీద అవగాహన కలిగిస్తున్నారు.

ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగిస్తూ గవర్నర్, 'మన్ కీ బాత్' కార్యక్రమం దాని అంశం, రూపకల్పన, పరస్పర ప్రభావం, ప్రజలతోనూ మొత్తం సమాజంతోనూ సమాచార వినిమయం చేసే వినూత్న మార్గంలో ఈ కార్యక్రమం చాల ప్రత్యేకమైనదని అన్నారు.

# మిరియాలు వల్ల ఉపయోగాలు

మిరియాలను మసాలాల్లో రారాజు అని పిలుస్తారు. ఇది వంటకాలకు ఘాటైన రుచిని ఇస్తుంది. మిరియాలు.. ఆహారం రుచని పెంచడమే కాకుండా, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. ఆయుర్వేదంలో వ్యాధులను నయం చేయడానికి మిరియాలను ఔషదంలా వాడతారు. మిరియాలు క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను నుంచి రక్షిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నల్ల మిరియాల్లో పెప్పరైన్, కాప్సేసిన్ అనే కెమికల్స్ ఉంటాయి. వీటి వల్లే మిరియాలకు ఘాటైన వాసన ఉంటుంది. ఈ పెప్పరైన్ శ్వాసను నియంత్రించి మెదడు పనితీరుని చురుగ్గా ఉంచుతుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవే మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. మిరియాలాలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మంచిది. గాయాలు నయం చేయడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. దీనిలో విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ బి6, థయామిన్, నియాసిన్, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియలో గుణాలు పుష్కలంగా ఉన్నాయి.

ఆయుర్వేదంలో మిరియాలను శక్తివంతమైన ఔషదంలా పరిగణిస్తారని ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్సర్ అన్నారు. నల్ల మిరియాలను ఆయుర్వేదంలో మారీచ అని పిలుస్తారని అన్నారు. మిరియాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా వాడాలో డా. దీక్షా భావ్సర్ ఇన్‌స్టా గ్రామ్ పోస్టులో షేర్ చేశారు. మిరియాలు 22 ఆరోగ్య సమస్యలకు ఔషదమని దీక్షా భావ్సర్ అన్నారు.



**వీటికి ఔషదం..** మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. మిరియాలు తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది.

జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఆయాసాన్ని తగ్గించడానికి మిరియాలు గొప్పగా పని చేస్తాయి.

మిరియాలు కాలేయాన్ని శుద్ధిచేసి దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫ్యాటీలివర్‌ని అదుపులో ఉంచుతాయి.

మిరియాలు పేగులను శుభ్రపరిచి జీర్ణసంబంధ సమస్యలను దూరం చేస్తాయి. పొట్ట, పేగుల్లోని అదనపు గాలిని తొలగిస్తాయి.

మిరియాలలో ఉండే.. అనోరెక్సియా టేస్ట్ బడ్స్‌ను ఉత్తేజితం చేస్తాయి. దీనివల్ల జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది.

మిరియాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. మిరియాలు తీసుకుంటే.. కీళ్ల నొప్పులు, పేగులలో మంట తగ్గుతుంది.

మిరియాలలో ఉండే.. పైపరైన్ యాంటీఆక్సిడెంట్‌గా పని చేసి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. దీనివల్ల గుండె సమస్యలు, క్యాన్సర్, ఆస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**నోటి ఆరోగ్యానికి మంచిది**

అలర్జీలు, సైనసైటిస్‌లకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.

శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.

అల్జీమర్స్, మెదడు ఆరోగ్యానికి మంచిది.

క్యాన్సర్‌ను నివారించడానికి, పోరాడటానికి కూడా మిరియాలు సహాయపడతాయి.

**ఎలా తీసుకోవాలి..** మీరు పైన పేర్కొన్న వ్యాధులతో బాధపడుతుంటే, వాటి నుంచి దూరంగా ఉండాలనుకుంటే.. ప్రతిరోజూ ఒక నల్ల మిరియాలు తింటే చాలు.. దాన్ని డైరెక్ట్‌గా నమలవచ్చు, మీ ఆహారంలో వేసుకున్నా మంచిదే. మంచి రిజల్ట్స్ రావడానికి ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపతో ఒక నల్ల మిరియం తినాలని డా. దీక్షా భావ్సర్ సూచించారు. ఇలా చేస్తే హార్మోన్ల అసమతుల్యత, డయాబెటిస్, అమినోరియా, నెలసరి సమస్యలు దూరమవుతాయి.

**తేనెతో తినండి..** నల్ల మిరియాలు, తేనె కలిపి తింటే ఆరోగ్యానికి మంచిదని డా. దీక్షా భావ్సర్ అన్నారు. మిరియాలను పసుపు, తేనెలో కలుపుకుని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుందని, శ్వాసకోశ సమస్యలు దూరమవుతాయని అన్నారు.

**మిరియాల పాలు..** నిద్రపోయే ముందు కొంచెం మిరియాల పొడి, శొంఠి పొడి, వేడి పాలల్లో వేసుకుని తాగితే.. నిద్రలేమి సమస్య దూరమవుతుంది, కీళ్ల నొప్పులు తగ్గుతాయి, ఇమ్యూనిటీ పెరుగుతుంది.

**మిరియాలు నెయ్యి..** నిద్రపోయే ముందు ఒక స్పూన్ నెయ్యిలో మిరియాల పొడి వేసుకుని తాగితే.. ఒత్తిడి దూరమవుతుంది, మానసిక ఆరోగ్య మెరుగుపడుతుంది, ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇవన్నీ కదరకపోతే.. మీ వంటల్లో మిరియాలు వాడవచ్చని డా. దీక్షా భావ్సర్ అన్నారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు కాఫీ తాగవచ్చా?

ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.

ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.

**గుండె వ్యాధి :** శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.

**మధుమేహం మరియు కెఫిన్ తీసుకోవడం :** అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.




**పరిశోధనలు ఏం చెబుతున్నాయి:** మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. FDA మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.

# కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలా?



సిట్రస్ ఆధారిత వస్తువులపై మక్కువ ఉన్నవారికి, లెమన్ వొర్బానా మొక్క ఖచ్చితంగా హిట్ అవుతుంది. నిమ్మకాయ లెమన్ వొర్బానా చిన్న నిమ్మకాయలా కనిపిస్తుంది. దీని ఆకులు నిగనిగలాడే ఆకుపచ్చ రంగులో ఉంటాయి. మరియు దాని ఆకులు తీపి మరియు అదే సమయంలో నిమ్మ వాసన. కాబట్టి వాటిని పానీయాలు, సలాడ్లు, జెల్లీలు, ఉడకబెట్టిన పులుసులు, సూప్‌లు, చేపలు మరియు మాంసాలకు కలుపుతారు.

కొన్నిసార్లు, నిమ్మకాయకు బదులుగా నిమ్మకాయ సువాసన కలిగిన నిమ్మకాయ వెర్బెనా మొక్క యొక్క ఆకులను ఆహారంలో కలుపుతారు. ఈ ఆకులను ఆహారంలో సువాసన కోసమే కాకుండా వాటిలో ఉండే పోషకాల కోసం కూడా కలుపుతారు.

1. అలసిపోయిన కండరాలను నయం చేస్తుంది లెమన్ వొర్బానాలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి న్యూట్రోఫిల్స్ అనే తెల్ల రక్తకణాలను ఆక్సీకరణం వల్ల దెబ్బతినకుండా నిరోధిస్తాయి. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మనం రోజూ వ్యాయామాలు చేసినప్పుడు, ఆ వ్యాయామాలు పూర్తి చేసిన తర్వాత మన కండరాలు నొప్పులుగా ఉంటాయి. మనం చాలా తేలికగా కదలలేము. ఈ సమస్యను పరిష్కరించడానికి లెమన్ వోర్బానా సహాయం చేస్తుంది. లెమన్ వోర్బానాలో సారం నుండి సేకరించిన యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లపై ఒక అధ్యయనం నిర్వహించబడింది. ఆరోగ్యకరమైన పురుష వాలంటీర్లు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. లెమన్ వోర్బానా రసం తాగిన తర్వాత 3 వారాల పాటు 90 నిమిషాల పరుగు చేయాలని కోరారు. వారు పరిగెత్తినప్పుడు, వారి యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ కార్యకలాపాలు, ఆక్సీకరణ ఒత్తిడి గుర్తులు, తాపజనక లేదా అలెర్జీ సైటోకిన్‌లు మరియు కండరాల నష్టం నిశితంగా పరిశీలించబడ్డాయి. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్బానా సారంలోని యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లు ఎక్కువ దూరం పరుగెత్తడం వల్ల కండరాలకు కలిగే నష్టాన్ని తగ్గించి, కండరాల పుండ్లు ఏర్పడకుండా నివారిస్తాయని కనుగొనబడింది. మరియు లెమన్ వెర్బెనా సారం వ్యాయామం చేయడానికి మన శరీరం యొక్క సెల్యులార్ అనుసరణలను నిరోధించకుండా ఈ ప్రభావాన్ని చేసిందని కనుగొనబడింది. దీనితో, లెమన్ వోర్బానా సారం వ్యాయామానికి అనుగుణంగా ఉంటుంది మరియు శరీరానికి హాని కలిగించకుండా కండరాలను బలపరుస్తుంది, కండరాల నొప్పిని తగ్గిస్తుంది.

2. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది వయసు పెరిగేకొద్దీ కీళ్లపై అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. నిమ్మకాయ వెర్బెనా కీళ్లను బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే నిమ్మకాయ జ్యూస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ (ఫిష్ ఆయిల్)ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల మన కీళ్లను ఆరోగ్యంగా ఉంచవచ్చని ఒక అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనంలో, కీళ్ల నొప్పులు మరియు అసౌకర్యంతో బాధపడుతున్న 45 మంది రోగులు పాల్గొన్నారు. వారిలో కొందరు 9 వారాల పాటు లెమన్ వోర్బానా రసాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారు. ఇతరులు దీనిని ప్లేసిబోగా తీసుకున్నారు. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్బెనా సారాన్ని డైటరీ సప్లిమెంట్‌గా తీసుకున్న వారికి కీళ్ల నొప్పులు గణనీయంగా తగ్గాయని మరియు వారి శరీర బరువు పెరుగుతుందని కనుగొనబడింది, అయితే లెమన్ వోర్బానా ప్లేసిబోగా తీసుకున్న వారు అలా చేయలేదు. మరియు ఈ అధ్యయనం ప్రారంభించిన 3 నుండి 4 వారాలలో ఈ సానుకూల ప్రభావం సంభవించిందని కనుగొంది. అయితే, లెమన్ వోర్బానాను మన ప్రధాన భోజనానికి ప్రత్యామ్నాయంగా తీసుకుంటే మరియు పూర్తి ప్రయోజనాలను పొందవచ్చో తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు జరగాలి.

3. స్టాఫ్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది చర్మంపై దద్దుర్లు, వికారం, వాంతులు, అతిసారం, నిర్జలీకరణం, తక్కువ రక్తపోటు మరియు కొన్ని తీవ్రమైన అనారోగ్యాలు స్టాఫ్ ఇన్ఫెక్షన్ వల్ల సంభవించవచ్చు. యాంటీబయాటిక్ నిరోధకతను ఎదుర్కోవడం కొంచెం కష్టం. అయితే, వాటిని సహజంగా నయం చేయడం చాలా ముఖ్యం. లెమన్ వోర్బెనానుండి సేకరించిన ఇథనాల్ వివిధ రకాల క్లినికల్ లాబొరేటరీ అధ్యయనాలలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిరోధిస్తుంది. స్టాఫ్‌తో చర్మవ్యాధులు ఉన్న జంతువులలో ఇటీవలి అధ్యయనం నిర్వహించబడింది. అధ్యయనానికి గురైన జంతువులను 4 గ్రూపులుగా విభజించారు. వారికి 7 రోజుల పాటు ఎటువంటి చికిత్స అందించబడలేదు, లెమన్ వెర్బెనా సారం నుండి తీసిన ఇథనాల్‌తో తయారు చేసిన లేపనం వారి చర్మానికి పూయబడింది లేదా నిమ్మకాయ వెర్బెనా సారంతో ఇంజెక్ట్ చేయబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి. అధ్యయనం ముగింపులో, లెమన్ వెర్బెనా నుండి సేకరించిన లేపనం విజయవంతంగా పని చేసి, దాని ప్రారంభ దశలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిలిపివేసినట్లు కనుగొనబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి. అధ్యయనం ముగింపులో, నిమ్మకాయ వెర్బెనా నుండి సేకరించిన లేపనం విజయవంతంగా పని చేసి, దాని ప్రారంభ దశలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిలిపివేసినట్లు కనుగొనబడింది.

4. మల్టిపుల్ స్క్లెరోసిస్ నివారిస్తుంది మల్టిపుల్ స్క్లెరోసిస్ దృష్టి నష్టం, నొప్పి, అలసట, బలహీనమైన సమన్వయం మరియు ఇతర లక్షణాలను కలిగిస్తుంది. అయితే, వారి ప్రభావం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. గట్టి చర్మ వ్యాధుల విషయంలో, శరీరంలో వాపు లేదా అలెర్జీలు సంభవిస్తాయి. కానీ లెమన్ వోబెనా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. 2014లో వెన్నుపాము పక్షవాతంతో బాధపడుతున్న 30 మందిపై ఒక అధ్యయనం జరిగింది. వారికి సప్లిమెంట్‌గా యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే లెమన్ వోర్బానా జ్యూస్ ఇవ్వబడింది. ఈ అధ్యయనం ముగింపులో, సెకండరీ వెన్నెముక వ్యాధులతో బాధపడుతున్న చాలా మంది రోగులు నిమ్మకాయ సారాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారని వారి సి యాంటీబాడీ ప్రోటీన్ స్థాయిలలో తగ్గుదల ఉందని కనుగొనబడింది. కాలేయం మరియు వాపులో ఉత్పత్తి చేయబడిన సి-రియాక్టివ్ ప్రోటీన్ కోసం రక్త పరీక్షల ఆధారంగా, వెన్నుపాము వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులలో వాపు మరియు అలెర్జీలను తగ్గించడానికి పరిశోధకులు నిమ్మకాయ వెర్బెనాను చూపించారు.

5. ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది 2016 సర్వే ప్రకారం 18 ఏళ్లు పైబడిన దాదాపు 1.9 మిలియన్ల మంది అధిక బరువుతో ఉన్నారు. అధిక బరువు మధుమేహం, గుండె జబ్బులు మరియు క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కాబట్టి శరీర బరువును సమతుల్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. నిమ్మకాయ వెర్బెనా ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తదుపరి అధ్యయనం సూచిస్తుంది. జంతువులతో ఒక అధ్యయనం నిర్వహించబడింది. స్థూలకాయంతో సంబంధం ఉన్న జీవక్రియ సమస్యలను మెరుగుపరిచేందుకు నిమ్మకాయ వెర్బెనాలో ఉండే యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్ల సామర్థ్యం ప్రత్యేకంగా ఫాస్ఫోలిపిడ్‌లకు సంబంధించి పరిశీలించబడింది. చివరగా, లెమన్ వెర్బెనా నుండి తీసిన సారం శరీరంలో ట్రైగ్లిజరైడ్ ఏర్పడకుండా నిరోధిస్తుందని, మంటను తగ్గించిందని మరియు ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా పోరాడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. మొత్తంమీద నిమ్మకాయ వొబ్బేనా వోబుస్కోసైడ్ కంటే మెరుగ్గా పనిచేస్తుందని కనుగొన్నారు.

చివరగా 2017లో 54 మంది అధిక బరువు గల మహిళలతో ఒక క్లినికల్ అధ్యయనం నిర్వహించబడింది. వివిధ రకాల మందార (మందార సబ్దరిఫా) మరియు నిమ్మకాయ వోబ్బెనా (అలోసియా ట్రిఫిల్లా) వారికి సప్లిమెంట్‌లుగా ఇవ్వబడ్డాయి మరియు వాటి ప్రభావాలను పర్యవేక్షించారు. చివరగా, ఒక నెల తర్వాత, ప్రతిరోజూ 500 గ్రాముల నిమ్మకాయ మరియు మందారను సప్లిమెంట్‌గా ఇచ్చిన మహిళలకు కడుపు నిండుగా మరియు అదే సమయంలో ఆకలి తక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది. కానీ వీటిని ప్లేసిబోగా తీసుకున్న వారు ఈ ప్రభావాలను అనుభవించలేదని కూడా కనుగొనబడింది. కాలక్రమేణా ఈ వ్యత్యాసం పెరిగినట్లు కూడా కనుగొనబడింది.

# పుట్టగొడుగులు తింటే.. క్యాన్సర్ రాదా..?



పుట్టగొడుగులు.. వీటినే మష్రూమ్స్ అని కూడా అంటాం. ఇవి వెజిటేరియన్స్‌కు.. నాన్‌వెజ్ అనే చెప్పుకోవచ్చు. శాఖాహారులకు ప్రొటీన్ అందించే సూపర్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. ఎన్నో ఎళ్లుగా పుట్టుగొడుగులను ఆహారంగానూ, ఔషదాల్లోనూ ఉపయోగిస్తున్నారు. పుట్టగొడుగు మన డైట్‌లో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మష్రూమ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2 ఉంటాయి. పుట్ట గొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడతాయి. ఇవి క్యాన్సర్ రాకుండా, శరీల అవయవాల్లో ఇన్ఫ్లమేషన్ తగ్గించేందుకు తోడ్పడతాయి.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా మన డైట్‌లో పుట్టగొడుగలను చేర్చుకోవాలని సిఫార్సు చేశారు. పుట్టగొడుగులు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను.. ఇన్‌స్టా పోస్ట్‌లో షేర్ చేశారు. మష్రూమ్స్‌లో ఫ్యాట్ ఉండదు, సోడియం తక్కువగా ఉంటుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి, కొలెస్ట్రాల్ ఉండవు, అలాగే ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి అని లవ్‌నీత్ బాత్రా అన్నారు. వర్షాకాలంలో మష్రూమ్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ దరిచేరవని అన్నారు.

**గుండెకు మంచిది..** మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మంచిదని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. వీటిలో సోడియం తక్కువగా, పొటాషియం మెండుగా ఉంటుంది. పుట్టగొడుగులు తింటే.. శరీరంలో సోడియం స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు పుట్టగొడుగులు తినాలని లవ్‌నీత్ బాత్రా సూచించారు.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది..** పుట్టగొడుగులలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. పుట్టగొడుగులలో ఉండే.. ఒలిగోశాకరైడ్‌లు పేగులో ప్రీబయోటిక్‌గా పనిచేస్తాయి. ఇవి గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. పుట్టగొడుగులు తింటే.. పేగు వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్‌తో పోరాడుతుంది..** పుట్టగొడుగులలో ఉండే లినోలిక్ యాసిడ్ యాంటీ కార్సినోజెనిక్ కాంపౌండ్‌గా పనిచేస్తుంది. శరీరంలో అధిక ఈస్ట్రోజెన్ స్థాయిల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను అణిచివేసేందుకు. ఇది రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది.

**డిప్రెషన్ తగ్గుతుంది..** పుట్టగొడుగులు శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని స్టేట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అధ్యయనంలో వెల్లడైంది. సుమారు 11 ఏళ్ల పాటు 24 వేల మంది ఆహార అలవాట్లను పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. పుట్ట గొడుగులు తినేవారికి డిప్రెషన్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటున్నట్టు తేల్చారు. పుట్ట గొడుగుల్లోని ఎర్గోథియోనీన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటుంది. పుట్టగొడుగుల్లో ఆందోళనను తగ్గించే పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది.

**అందాన్ని పెంచుతుంది..** పుట్టగొడుగులను సౌందర్య ఉత్పత్తులలోనూ వాడతారు. మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. చర్మం ముడతల నివారణిగానూ, కణాలను పునరుజ్జీవింప చేయడంలోనూ సహాయపడుతుంది. పుట్ట గొడుగుల్లో ఉండే పోషకాలు, ఔషధ గుణాలు ముఖకాంతిని పెంచుతాయి. అందుకే యాంటీ ఏజింగ్ క్రీములు, లోషన్లు, సీరమ్స్ తయారీలో పుట్ట గొడుగుల నూనెలను ఉపయోగిస్తుంటారు. పుట్టగొడుగులను ఆహారంలో భాగం చేసుకుంటే చర్మం పొడిబారడం సమస్య తగ్గుతుంది.

## స్టీల్ ప్లాంట్ ఐఎన్ టి యుసి కార్యాలయంలో మేడే ఉత్సవాలు



గాజువాక, (విశాఖ సమాచారమ్): కార్మిక వర్గం ఎంతో కష్టపడి, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులకు నేడు భంగం కలుగుతుందని, ఉద్యమ స్ఫూర్తితో హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ ప్లాంట్ యూనియన్ కార్యాలయంలో జరిగిన మే డే సందర్భంగా జెండా ఆ విష్కరించి మాట్లాడారు. కార్మిక సంక్షేమ విషయంలో ఇంటక్ రాజీలేని పోరా టాలు చేస్తుందన్నారు. ప్రతి కార్మికుడికి ఇంటక్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు బీఎన్. రాజు, సంపూర్ణం, వేణువర్మ, మధుసూధన్ రావు, జాన్ మనీషా, గంగవరం గోపి, డి.గోపాల్, శ్రీలేఖ, రవికుమార్, డి.మోహన్, పాలిపిల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వై వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు.ప్రజానీకం పట్ల, పార్టీ శ్రేణుల పట్ల మీరు చూపుతున్న ఆదరణ, అభిమానం ఎంతో గొప్పది. మీ దిశా, నిర్దేశం లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టు గా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో..మీ మార్గదర్శకత్వం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గొప్ప విజయాలు సాధించారన్నారు.

. డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, ఏపీ శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు.

## అభిజిమ్‌లో వెలగపూడి, అలిఖాన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):విశాఖ జిల్లాలో అభిజిమ్ వారి బాడీ బిల్డింగ్ కార్యక్రమం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు గారు మరియు గోల్డెన్ ఇండస్ట్రీస్ అధినేత అలీ ఖాన్ చిత్తూరు హాజరయ్యారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 14 ఫిర్యాదులు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు.

స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఆయన సూచించారు.

నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 14 ఫిర్యాదులు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

## మేడే సభలో రాష్ట్ర పరిసర శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

గాజువాక , (విశాఖ సమాచారమ్): కార్మికు లోకానికి వెన్నుదన్నుగా నిలిచింది ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఒక్కరేనని, పార్టీ పేరులోనే కార్మికులకు ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేడే సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు కలడింది బద్రీనాథ్ నేతృత్వంలో నగరంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం కార్మిక దినోత్సవ సంబరాలు ఘనంగా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఉన్నారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పలు కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నారు అని విజ్ఞప్తి చేశారు . అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులకు, మున్సిపల్ కార్మికులకు కోసం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారో అందరికీ తెలుసని ఆయన అన్నారు. రాష్ట్రంలో స్థాపించి పరిశ్రమలలో 75% ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి దానిని అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదేని అని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి నిర్ణయం తీసుకోలేదని అమర్నాథ్ వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని ప్రతిపక్షాలు అనేక విమర్శలు చేస్తున్నాయని, ఇందులో ఏమాత్రం నిజం లేదని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటినుంచి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిందని తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు సంపూర్ణంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించకూడదన్నదే మా నినాదమని ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజుల కిందట ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు కూడా తనకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప, వేరే అవసరాలు లేవని జగన్మోహన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారని దీన్నిబట్టి స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను విశ్వసించవద్దని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో భాగంగానే మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖలో అదాని డేటా సెంటర్ కు శంకుస్థాపనలు చేస్తున్నారని అమర్నాథ్ పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే భోగాపురం ఎయిర్పోర్ట్ కు శంకుస్థాపన చేసి చంద్రబాబు చేతులు దులుపుకొన్నారని, తమ ప్రభుత్వం అన్ని అనుమతులు తెచ్చుకున్న తర్వాతే శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. సమీప భవిష్యత్తులో మరిన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి రంగం సిద్ధం చేస్తోందని అమర్నాథ్ చెప్పారు.

అనంతరం అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ తగరపువలస జూట్ మిల్లు 20 సంవత్సరాల పాటు మూత పడినప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే జూట్ మిల్ కార్మికులకు 20 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించిందని చెప్పారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని కూడా తెలుగుదేశం ప్రభుత్వమే మూయించిందని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఎయిర్పోర్టులో ప్లాంట్ కార్మికులతో గంటన్నర పాటు చర్చలు జరిపారని, ప్లాంటు ప్రైవేటీకరణ కాదని జగన్మోహన్ రెడ్డి విశ్వసిస్తున్నారని అవంతి చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో మొట్టమొదట పాల్గొన్నది వైసిపి అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పించారని ఆయన చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని మంత్రి అమర్నాథ్ కు అవంతి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాజీనామా చేసినట్టు గంటా శ్రీనివాస్ చెప్పుకుంటున్నారని, అలా అయితే గత ఎమ్మెల్సీ ఆయన ఎన్నికల్లో ఆయన ఎందుకు ఓటు వేసారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు విమర్శించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించే విషయంలో జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలను చేపట్టి మనసున్న నాయకుడిగా నిరూపించుకున్నారని చెప్పారు.

లిఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిలి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే వస్తుందని, అయితే ప్రతిపక్షాలు ప్రజలను మభ్యపెట్టడానికి అనేక ప్రకటనలు చేస్తున్నాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని జగన్మోహన్ రెడ్డి కార్మికులకు ఇప్పటికే భరోసా ఇచ్చారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘం నాయకుడు మస్తానప్ప మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి గర్వకారణం అని, దీనిని ప్రైవేటీకరించాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ పార్టీ స్టీల్ ప్లాంట్ కార్మిక పోరాటానికి మద్దతునిస్తోందని చెప్పారు.



**పక్కి దివాకర్ కి సంతాపం :**

విశాఖ పట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయుకులు , బి.సి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ కి సభ సంతాపం తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి నగర మేయర్ గోలాగాని హరి వెంకట కుమారి,సమన్వయ కర్తలు కే.కే రాజు , గాజువాక మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామ్మయ్య , రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ, సుజాత సత్యనారాయణ , అప్పల కొండ , కే.వి బాబా జోనల్ ఇన్ చార్జులు తుళ్ళి చంద్ర శేఖర్ , మారుతి ప్రసాద్,అల్లంపల్లి రాజ బాబు ,కంపా హనోక్ , జిల్లా అనుబంధ అధ్యక్షుల ఆడాల కృపా జ్యోతి , బోని శివ రామ కృష్ణ , వక చంద్ర శేఖర్ రెడ్డి , అప్పన పార్టీ నాయుకులురవి రెడ్డి , పేర్ల విజయ చంద్ర , నడింపల్లి కృష్ణమ్ రాజు,ద్రోణంరాజు శ్రీ వత్సవ , పెడాడ రమణి కుమారి , పిలా వెంకట లక్ష్మి , కార్పొరేటర్లు బాణాల శ్రీనివాస్, అల్లు శంకర్ రావు , బిపిన్ కుమార్ జైన్ , అప్పల రత్నం , రెయ్యి వెంకట రమణ, చొక్కర శేఖర్ తదితరలు పాల్గొన్నారు.

వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, వైసిపి మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు**

వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడు సుబ్బారెడ్డి అని, ఆయన దీర్ఘాయుష్షుతో, సుఖ సంతోషాలతో ఉండాలని నాయకులు కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో వైసిపిని గెలిపించేందుకు సుబ్బారెడ్డి వెంట నడుస్తామని నాయకులు చెప్పారు.

అంతకుముందు పార్టీ

కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ పతాకాన్ని మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## 137వ అంతర్జాతీయ ప్రపంచ కార్మిక దినోత్సవం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): మే డే ఉత్సవాలు ఆరిలోవ సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్మికులు 22 మే డే జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విశాఖ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్. వి. కుమార్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్మిక హక్కుల దీక్షా దినం స్ఫూర్తితో కార్మిక వర్గంపై జరుగుతున్న దాడులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. 137 సంవత్సరాల క్రితం 8 గంటల పని దినం కోసం పోరాడి విజయం సాధించిన దినం మేడే నాటి పోరాట స్ఫూర్తితో భారత కార్మిక వర్గం అనేక చట్టాలను హక్కులను సాధించుకుంది. కానీ సరళీకరణ , ప్రపంచీకరణ , ప్రైవేటీకరణ విధానాలు అమలు తర్వాత కార్మిక వర్గంపై రోజురోజుకు భారాలు పెరుగుతున్నాయని . 2014 సంవత్సరములో వచ్చిన మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చింది . ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మిక వర్గం ఇప్పటివరకు అనుభవిస్తున్న అనేక హక్కులను కోల్పోస్తు వస్తుందని. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నేడు రైల్వే, విమానాశ్రయాలు ,ఎల్ఐసి బ్యాంకింగ్, సముద్ర సంస్థలు, రోడ్లు ,గనులు ,అంతరిక్షం, ఇటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టుబెట్టుతుంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఆధునిక దేవాలయాలు అంటే నేడు మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలు చావడానికి పుట్టాయని అంటున్నాడు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది ప్రాణ త్యాగముతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయాలని పూనుకుంది. మోడీ ప్రభుత్వం ఈ దేశంలో కార్మిక వర్గానికే కాదు మొత్తం దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గం రైతాంగ వ్యవసాయ కార్మికులపై తన దాడిని ఎక్కు పెట్టింది అని తెలిపారు ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న ఆశా అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం వి. ఓ.ఎ వంటి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని వీరికి కనీసం వేతనాలు అమలు చేయడం లేదని గౌరవ వేతనంతో శ్రమ దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అందుకే ఈ "మేడే" కార్మికుల హక్కుల దీక్ష దినం స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణకు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీపరం చేయరాదని కాళీ పోస్టును భర్తీ చేయాలని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మికులు రావాలని పోరాటంతోనే హక్కులను సాధించుకోగలమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఐ. సి .నాయుడు వి. ఎన్ .కుమార్ పి శంకర్ నాగరాజు ఏ రమణ బి . రత్నం కాండం గౌరీ జీవీఎంసీ బిల్డింగ్ ముఠా ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ డిస్ట్రిక్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): స్థానిక 28వ వార్డ్ నెహ్రూ నగర్ కాలనీ జైమ్ పార్క్ నందు ఓపెన్ డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ నిర్వహించారం ఈ యొక్క టోర్నమెంట్ కి ముఖ్యఅతిధి గా 28వ వార్డు వైఎస్ఆర్‌సీపీ పార్టీ ఇంచార్జి పల్లా దుర్గా మరియూ సోషల్ warkar కోన గోవిందరావు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమ నిరవ్వహికుడు రాంబో పవర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ అయినా కనకరాజు అయిన కనకరాజును ఈ యొక్క కార్యక్రమునకు సహాయ సహకారాలు అందిచ్చిన జి వి రామ చంద్రరావు ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు మరియు ఎస్ ఎస్ క్రియసన్ ఆదినేత కంచర్ల అచ్చుతరావు గారికి అభినందాలు తదనంతరం గేలి పొందిన విజేత లకు బహుమతులు ఎవ్వడం జరిగింది ఈ యొక్క కార్య క్రమంలో కోచ్ లు అసోసియేట్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రజల నుండి వచ్చే స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జాయింట్ కలెక్టర్ కె .యస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఇతర అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈనెల 9 వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభించు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం యొక్క వివరాలు అధికారులందరూ ముందుగానే తెలుసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను మరింత నాణ్యతగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు 'జగనన్న కు చెబుదాం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ అత్యంత ప్రాధాన్యత కల్పించి అర్జీలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.

**ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : కలెక్టర్**

ఈనెల మూడవ తేదీన విశాఖ జిల్లాలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనబోవు ఉద్యోగులు యొక్క వివరములు కలెక్టరేట్ కార్యాలయానికి ముందుగానే సమర్పించి పాసులు తీసుకోవాలని అన్నారు . పాసులు లేకుండా ఎవరికి అనుమతి లేదని చెప్పారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 49 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ వర్మ ,పోలీస్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సారి పిల్లి శ్రీను ను పరామర్శించిన అక్కరమాని వెంకటరావు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10 వ వార్డు ఎస్. ఐ. జి నగర్ లో నాగేశ్వరరావు పేట గ్రామ ప్రెసిడెంట్ సారిపిల్లి శ్రీను ఈ మధ్య కొన్ని రోజుల క్రితం కిడ్నీ స్టోన్స్ కారణంగా హాస్పిటల్ లో చికిత్స జరిగింది. స్థానిక వార్డ్ ఇంచార్జ్ జగ్గు పిల్ల అప్పలరాజు, విశాఖ తూర్పు వైసిపి సీనియర్ నాయకులు అక్క రమా ని వెంకట్రావు తెలియజేయడంతో సోమవారం సారి పిల్ల శ్రీను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి జగ్గుపిల్ల అప్పలరాజు ,20 వార్డు ఇంచార్జి మువ్వల సురేష్ , ఒమ్మి శ్రీను, మొల్లి వెంకటరమణ, చలం, కనకాల కృష్ణ,చింతా శ్రీను,నాయకులు పాల్గొన్నారు.

# జి.ఎం.ఆర్. - భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

## మే 3న శంకుస్థాపనకు ముమ్మరంగా ఏర్పాట్లు



విజయనగరం: ఉత్తరాంధ్ర అభివృద్ధిలో అత్యంత కీలకంగా భావిస్తున్న, ఈ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చగల భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కీలక దశకు చేరుకుంది. 2015లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదించిన నాటి నుంచి గత తొమ్మిదేళ్లుగా ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్న ఈ ప్రాజెక్టు, నేడు వాటిని అధిగమించి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలతో నేడు పనులు ప్రారంభించే స్థాయికి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయనుండటంతో ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కొత్త దిశను నిర్దేశించనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ఉద్యోగాల కల్పనతో పాటు ఈ ప్రాంతంలో పారిశ్రామిక, పర్యాటక రంగాల వృద్ధికి ఊతమిచ్చి తద్వారా ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుంది. కేవలం ఉత్తరాంధ్ర ప్రాంతానికే కాకుండా రాష్ట్రం బహుముఖ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కూడా ఈ ప్రాజెక్టు దోహదం చేయనుంది.

**2,203 ఎకరాల్లో నిర్మాణం :**

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఉత్తరాంధ్ర ప్రాంతానికే చెందిన పారిశ్రామిక వేత్త గ్రంథి మల్లిఖార్జున రావుకు చెందిన జి.ఎం.ఆర్. గ్రూప్ 2,203 ఎకరాల్లో నిర్మించనుంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు భూమిని సేకరించి జి.ఎం.ఆర్.గ్రూప్‌కు అందజేసింది. ఇందులో రూ.4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు తొలిదశ నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టనుంది. పనులు ప్రారంభించిన నాటి నుంచి గరిష్టంగా మూడేళ్ల వ్యవధిలో నిర్మాణాన్ని పూర్తిచేసి ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఆ సంస్థ నిర్వహించాల్సి వుంది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానం(పిపిపి)లో డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్ ఫర్ విధానంలో జి.ఎం.ఆర్.విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. తొలిదశలో భాగంగా ఏటా 60 లక్షల మంది(ఆరు మిలియన్ల) ప్రయాణీకులు ఈ ఎయిర్‌పోర్టు ద్వారా ప్రయాణాలు సాగించేలా రూపొందిస్తున్నారు. ఆ తర్వాతి దశల్లో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ప్రతి ఏటా 4 కోట్ల(40 మిలియన్ల) ప్రయాణీకులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తారు. కొత్త తరం సౌకర్యాలతో పాటు టెక్నాలజీ ఆధారిత సేవలతో ప్రయాణీకులకు మెరుగైన ప్రయాణ అనుభూతిని కలిగించేలా రూపొందనుంది. ఎయిర్‌పోర్టు లో ఎంతో కీలకమైన రన్‌వే 3.8 కిలోమీటర్ల పొడవుతో ఏర్పాటు చేస్తున్నారు.

**ఉద్యోగాల కల్పతరువు....**

దాదాపు 5 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించనున్న దేశీయ, అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఈ ఎయిర్‌పోర్టుకు అదనపు బలంగా చెప్పవచ్చు. ఈ కార్గో టెర్మినల్ ద్వారా మన రాష్ట్రంతోపాటు సరిహద్దున వున్న రాష్ట్రాల నుంచి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. దీనివల్ల ఈ ప్రాంతంలో గోడౌన్లకు గిరాకీ ఏర్పడి వాటి ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఎగుమతుల ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఎయిర్‌పోర్టు ప్రాంతంలో, పరిసర ప్రాంతాల్లో నిర్మాణ రంగం విస్తృతం కావడంతోపాటు ఆర్థిక కార్యకలాపాలు పెరిగి ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుంది.

**నిర్వాసితులకు అత్యుత్తమ పునరావాసం :**

ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం ప్రస్తుత దశకు చేరుకుందంటే అందుకు రాష్ట్ర ప్రభుత్వ దృఢ దీక్ష, ప్రభుత్వ సూచనలు సహకారంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలే కారణమని చెప్పాలి. 2019 వరకు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి కనీస స్థాయిలో కూడా భూసేకరణ ప్రక్రియ జరగలేదనే చెప్పాలి. ముఖ్యమంత్రిగా శ్రీ వై.ఎస్.జగన్ బాధ్యతలు చేపట్టాక ఉత్తరాంధ్రకే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలోనే ఎంతో కీలకమైన ఈ ఎయిర్‌పోర్టు భూసేకరణలో కదలిక వచ్చింది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి న్యాయస్థానాల్లో వున్న వివాదాలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఈ ప్రాజెక్టు ద్వారా నిర్వాసితులు అవుతున్న 4 గ్రామాల్లోని 404 కుటుంబాలకు అత్యుత్తమ పునరావాస ప్యాకేజీ ఇవ్వడంతోపాటు వారు గతంలో నివసించినప్పటి కంటే మెరుగైన జీవనానికి అవసరమైన వసతులతో గ్రామాలనే నిర్మించింది. తద్వారా భూసేకరణ కూడా త్వరగా చేపట్టేందుకు ఆయా గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి పనులకు మార్గం సుగమం చేసేందుకు వీలు కలిగింది. ఒక్కో నిర్వాసిత కుటుంబానికి 240 చదరపు గజాల స్థలం, ఇళ్లు నిర్మించుకొనేందుకు రూ.9.50 లక్షల సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ఆయా నిర్వాసిత కాలనీల్లో తాగునీరు, విద్యుత్, డ్రెయిన్లు, పాఠశాలలు, పార్కులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆలయాలు వంటి ఎన్నో సామాజిక వసతులను కల్పించి ఆధునిక కాలనీలను తలదన్నేలా వాటిని నిర్మించింది. రాష్ట్ర ప్రభుత్వం పునరావాస కాలనీల్లో వసతుల కల్పన, ఇళ్ల నిర్మాణానికి రూ.76 కోట్లు ఖర్చు చేసింది.

**రూ.790 కోట్లతో భూసేకరణ**

భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం 2700 ఎకరాల భూమిని సేకరించింది. దీనికోసం రూ.790 కోట్లు ఖర్చు చేసింది. సేకరించిన భూమిని ఏపి ఎయిర్‌పోర్టుల డెవలప్‌మెంట్ అథారిటీకి బదలాయించగా ఈ సంస్థ జి.ఎం.ఆర్.ఎయిర్‌పోర్టుకు 2200 ఎకరాలను అందజేసింది.

ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందా అని ఉత్తరాంధ్ర ప్రజానీకం ఎదురుచూస్తోంది. ఈ ప్రాంత అభివృద్ధిలో మైలురాయిలా నిలుస్తోన్న ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ నేతృత్వంలో ఒక రూపును సంతరించుకొని కీలక దశకు చేరుకోవడంతో ఈ ప్రాంత ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక, పారిశ్రామికాభివృద్ధి లేక పనుల కోసం కుటుంబాలతో సహా వలసలు వెళ్లే దుస్థితి ఎయిర్‌పోర్టు రాకతో ఈ ప్రాంత వాసులకు తప్పుతుందని ఆశిస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక స్థితిగతులను సమూలంగా మార్చివేసి ఈ ప్రాంత ప్రజల తలరాతను మార్చాలనే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ సంకల్పం వల్లే ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టులన్నీ సాకారమవుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా చేపడుతున్న చర్యలు ఉత్తరాంధ్ర ప్రజల్లో భవిష్యత్తుపై కొత్త ఆశలు రేపుతున్నాయి.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ ఆధ్వర్యంలో సోమవారం 137 వ మేడే వేడుకులు ఘనంగా నిర్వహించారు.అనకావల్లి మండలం మూలపేట గ్రామంలో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటీయూసీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులు సమావేశం లో కేక్ కట్ చేసిసంబరాలు ఘనంగా నిర్వహించారు.కొత్తూరు గ్రామ పంచాయితీ కార్యాలయంవద్ద పంచాయితీ కార్మికుడు చేవ్వేటి. నాగేశ్వరరావు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరణ చేశారు,

**అనకాపల్లి పట్టణం........**

ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏఐటీయూసీ జెండాను ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు బిక్కు బాబు ఆవిష్కరణ చేశారు.

గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏఐటీయూసీ జెండాను అల్యూమినం వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పెంటకోట. ప్రసాద్ ఆవిష్కరణ చేశారు.

గుండాల సెంటర్ వద్ద ఆటో కార్మిక స్టాండ్ వద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ సీనియర్ శ్రీరామ దాసు. అబ్బులు ఆవిష్కరణ చేశారు.

రైల్వే స్టేషన్ వద్ద ఆటో కార్మిక స్టాండ్ వద్ద ఏఐటీయూసీ జెండాను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాకాశి. వెంకటేశ్వర రావు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ, సీపీఐ పట్టణకార్యదర్శి వై. ఎస్. భద్రం,మాట్లాడుతూ

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా,ఎనిమిది గంటల పని దేశం కోసం,కనీస వేతనం కోసం,కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతున్న కార్మికులపై చికాగో నగరంలో 1886 మే పాశవికంగా జరిపిన కాల్పుల్లో కార్మికులు నేలకొరిగారని తెలిపారు.ఆ సందర్భంగా నేలపై ఉన్న నెత్తురుతో చొక్కాను తడిపి ఎగురవేసిన ఎరుపెక్కిన జండా కార్మికుల ఎర్ర జెండా అని వివరించారు.ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి అనేక చట్టాలు సాధించుకున్నారని తెలిపారు

కార్మికసంఘాలు నాయకులు కోరిబిల్లి. జగదీష్, శంకర్, నాయుడు, ఎరుకు నాయుడు, చందక. మంగ రాజు, కొలుసు. రాం బాబు, సైదులు, నారాయణ, రామకృష్ణ,పాల్గొన్నారు


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488